


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 31-07-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 279 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## గవర్నర్ బిశ్వభూషణ్‌తో సీఎం జగన్ భేటీ

విజయవాడ: గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో సీఎం జగన్ భేటీ అయ్యారు.

శాసనసభ నిరవధికంగా వాయిదా పడిన అనంతరం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, అసెంబ్లీ సమావేశాలు జరిగిన తీరుపై ఆయనతో చర్చించారు. బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించిన బిల్లుల గురించి గవర్నర్‌కు జగన్ వివరించారు.

విభజన సమస్యలు, నవరత్నాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## తలాక్.. తలాక్.. తలాక్..పై
# పునఃపరిశీలించాలి

### బిల్లు అమలుకు మేం వ్యతిరేకం .. వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి

### రాజ్యసభలో వాడీవేడి చర్చ



దిల్లీ: ట్రిపుల్ తలాక్ బిల్లుపై రాజ్యసభలో వాడీవేడిగా చర్చ కొనసాగుతోంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై జరిగిన చర్చలో వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. ట్రిపుల్ తలాక్ చెప్పడాన్ని నేరంగా పరిగణించడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును పునఃపరిశీలించాలని ఆయన కోరారు.

ట్రిపుల్ తలాక్ బిల్లుకు తాము వ్యతిరేకమని విజయసాయిరెడ్డి స్పష్టంచేశారు. తలాక్ చెప్పిన భర్తకు మూడేళ్లు జైలు శిక్ష విధించడం, అతనికున్న చట్టబద్ధమైన హక్కుకు వ్యతిరేకం.మూడేళ్ల పాటు జైలుకు పంపడం వల్ల అతడు పునరాలోచించే అవకాశం లేకుండా పోతుంది.ఈ కాలంలో భార్యకు ఏ విధంగా జీవనభృతి అందించగలడు.

సామాజిక సమస్య అయిన ట్రిపుల్ తలాక్‌ను నేరపూరితంగా మార్చడం వల్ల పరిష్కారం లభించదు. అందువల్ల ఈ బిల్లును పునఃపరిశీలించాలని మంత్రిని కోరుతున్నా. చివరగా మేం ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాం. తరువాయి 2లో..

# వరద గోదారి



- జలదిగ్బంధంలో అనేక గ్రామాలు
- ఆందోళనలో పలు గ్రామస్తులు
- ముందు జాగ్రత్తగా విద్యుత్ సరఫరా నిలిపివేత

దేవీపట్నం: ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు గోదావరిలో క్రమంగా వరద పెరుగుతోంది. ధవళేశ్వరం కాటన్ ఆనకట్ట వద్ద 3.22 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. 9.3 అడుగుల నీటిమట్టం నమోదైనట్లు అధికారులు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలోని మిగిలిన ప్రాంతాల్లోనూ వరద తీవ్రంగా ఉంది. గోదావరి డెల్టా కాల్వకు 4700 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా.. మిగిలిన నీరు సముద్రంలోకి పోతోంది. గతంతో పోల్చుకుంటే ఇది సాధారణ ప్రవాహమే అయినప్పటికీ పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యాంల వల్ల వరద ప్రవాహం మందగించింది.

దీంతో పశ్చిమగోదావరి జిల్లాలోని పోలవరం, తూర్పు గోదావరి జిల్లాలోని దేవీపట్నం మండలాల్లోని కొన్ని గ్రామాలు ముంపు బారిన పడే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. బూరుగుబొంది, తొయ్యేరు తదితర గ్రామాల పంటపొలాల్లోకి ఇప్పటికే వరద నీరు వచ్చి చేరింది. పూడిపల్లి వద్ద సీతపల్లి వాగుకు గోదావరి వరద పోటెత్తింది. దీంతో కచ్చులూరు నుంచి కొండమొదలు వరకు 16 గిరిజన గ్రామాల ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఆయా గ్రామాలకు అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. కరెంట్ లేకపోవడంతో కిరోసిన్ పంపిణీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గోదావరి నీటికి ఇంద్రావతి వరద తోడవ్వడంతో ఉద్ధృతి మరింత పెరిగే అవకాశముందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో కాటన్ బ్యారేజీ వద్ద 5 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చే అవకాశముందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరు జిల్లాల యంత్రాంగం అప్రమత్తమైంది. ముంపునకు గురయ్యే అవకాశమున్న గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**నాలుగు గ్రామాలు జలదిగ్బంధం**

గోదావరికి వరద పోటెత్తడంతో తూర్పుగోదావరి జిల్లా పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని తరువాయి 2లో..

## ఏపీ అసెంబ్లీ నిరవధిక వాయిదా

- 14 రోజుల పాటు జరిగిన సమావేశాలు
- 20 బిల్లులపై సుధీర్ఘ చర్చ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. మొత్తం 14 రోజులపాటు జరిగిన సమావేశాల్లో 20 కీలక బిల్లులపై సభ్యులు సుధీర్ఘంగా చర్చించారు.

మంగళవారం వైస్సార్‌సీపీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రసంగం అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు. పేద ప్రజల సంక్షేమమే ప్రధానంగా సాగిన అసెంబ్లీ ఈ సమావేశాలు ఎంతో చారిత్రాత్మకమైనవని అన్నారు.

సమావేశాల్లో బిల్లులపై సభ్యులంతా సుధీర్ఘంగా చర్చించడం శుభపరిణామం అన్నారు.

## గవర్నర్ బిశ్వభూషణ్‌తో పవన్ భేటీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హరిచందన్ రాష్ట్ర గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేసిన సమయంలో పవన్ కల్యాణ్ అందుబాటులో లేకపోవడంతో హాజరు కాలేకపోయారు. ప్రస్తుతం గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని పార్టీ కార్యాలయాల్లో సమావేశాలు నిర్వహిస్తున్న పవన్ కల్యాణ్... మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు.

పార్టీ తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తమ పార్టీ సిద్ధాంతాలు, కార్యకలాపాల గురించి బిశ్వభూషణ్ హరిచందన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గవర్నర్‌తో చర్చించినట్లు సమాచారం.

మరోవైపు, గవర్నర్‌ను కలిసిన వారిలో జనసేన ముఖ్య నేతలు నాదెండ్ల మనోహర్, నాగబాబు ఉన్నారు.

**వైకాపా ప్రభుత్వానికి 100 రోజుల సమయం**

వైకాపా ప్రభుత్వానికి వంద రోజుల సమయం ఇస్తున్నామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వంద రోజుల తర్వాత ప్రభుత్వ పాలనపై స్పందిస్తామని స్పష్టంచేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో కార్యకర్తలతో పవన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇసుక కొరత తీవ్రంగా ఉందన్నారు.

ఇసుక లేకపోవడం వల్ల తమ పార్టీ కార్యాలయ నిర్మాణం ఆగిపోయిందని చెప్పారు.

ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనకు సిద్ధమవుతామన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైకాపా, తెదేపా నాయకులు పొత్తు కోసం తనను సంప్రదించారని.. ఒంటరిగా పోటీ చేయాలని అనుకున్నందునే వారితో పొత్తు పెట్టుకోలేదని ఈ సందర్భంగా పవన్ స్పష్టం చేశారు.

## సమావేశాల్లో 19 కీలక బిల్లులు ఆమోదించాం

### పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్



అమరావతి: ప్రతిపక్ష పార్టీకి సమాన హక్కులు, అవకాశాలు ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేదని మంత్రి అవంతి శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ.. ఈ అసెంబ్లీ సమావేశాల్లో చారిత్రాత్మక బిల్లులు ఆమోదం పొందాయని తెలిపారు. అన్ని వర్గాలకు మంచి జరగాలని కీలక బిల్లులు ఆమోదించామన్నారు. రాబోయే రోజుల్లో అవినీతి రహిత పాలన ఉంటుందని తెలిపారు. ప్రతిపక్ష టీడీపీ వైఖరి సమంజసంగా లేదన్నారు. టీడీపీకి అవకాశం ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేదని ఆరోపించారు.




### ఫైబర్ గ్రిడ్, అన్నా క్యాంటీన్ల పేరిట
## వందల కోట్ల అవినీతి

### వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆరోపణ



అమరావతి : ఏపీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం శాసనసభ వాడివేడిగా ప్రారంభమైంది. ఫైబర్ గ్రిడ్, అన్నా క్యాంటీన్ల పేరిట వందల కోట్ల అవినీతి జరిగిందని అసెంబ్లీలో వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆరోపించారు. చివరి రోజు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. అధికార పార్టీ సభ్యుడు రాంరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అన్నా క్యాంటీన్ల అవకతకలను సభలో ప్రస్తవించారు. అన్నా క్యాంటీన్లను పెట్టి టీడీపీ నేతలు ప్రచారానికి వాడుకున్నారని, వాటిని ప్రక్షాళన చేయాలని కోరారు. ఈ క్యాంటీన్ల పేరిట తరువాయి 2లో..



## చింతకాయల వరహాలదొర చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం



నర్సీపట్నం : చింతకాయల వరహాలదొర చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వరహాల దొర మనుమడు, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు మేనల్లుడు హర్ష నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు వారాల కన్న అధిక సంఖ్యలో పేదలు పాల్గన్నారన్నారు. పేదవారికి వారంలో ఒక్క రోజు ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 150 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లాలం మురళీకృష్ణ, డాబా శ్రీను, పల్లా రామకృష్ణ, కురచ గణేష్, దోనబోయిన లోవ, పంచాడ అప్పారావు, బోళెం శ్రీను, గండి పవన్, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 60 కేజీల గంజాయి పట్టివేత



పట్టుబడిన గంజాయితో పోలీసులు

నర్సీపట్నం : నర్సీపట్నం టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో టాస్పార్క్ టీమ్ 60 కేజీల గంజాయిని పట్టుకున్నారని నర్సీపట్నం టౌన్ సిఐ లక్ష్మణ రావు తెలిపారు. మంగళ వారం ఆయన స్థానిక విలే కరులతో మాట్లాడుతూ సోమవారం రాత్రి టాస్పార్క్ టీమ్ పెదబొడ్డేపల్లి ఆర్‌సిఎం స్కూల్ వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ఒక ఆటో వేగంగా వెళ్లటాన్ని గమనించా రన్నారు. దాన్ని వెంబండించి కోటవురట్ల వెళ్లే దారిలో నిలుపుదల చేసి తనిఖీ చేయగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఆటో డ్రైవర్ పరారీ కాగా బిబి.పట్నం గ్రామానికి చెందిన ఏలాసు సోమునాయుడు(55), కోటవురట్ల మండలం సన్యాసిరాజుపాలెం గ్రామానికి చెందిన మొగలి సింహాచలం(45)లను అరెస్టు చేశామన్నారు. వీరి వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్ స్వాదీనం చేసుకొని ఆటోను సీజ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై లక్ష్మణరావు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

## - వెలుగు ఏపీఎం సురేష్

అనంతగిరి : మండలంలో గల కాశీపట్నం గ్రామంలో వెలుగు ఏపిఎం సురేష్ ఆధ్వ ర్యంలో లో వెలుగు సీసీలు మరియు మహిళా మండలి సభ్యులు పెద్ద ఎత్తున దోమల నివారణకు గురించి ర్యాలీ నిర్వహించారు ప్రతి ఇంటి ఆవరణలో శుభ్రంగా ఉంచుకోవాలని పరిశు భ్రంగా ఉంటే దోమల బెడద ఉండదని దానికి గ్రామంలో అందరూ దోమల నివారణకు కృషి చేయాలని అనంతగిరి వెలుగు కార్యాలయం అధికారి సురేష్ తెలిపారు మండలంలో సిబ్బందితో అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ కాశీపట్నం గ్రామంలో ర్యాలీ నిర్వ హించి గ్రామస్తులకు అవగాహన కార్య క్రమం ఏర్పాటు చేశారు దోమలు రాకుండా ముందు జాగ్రత్తగా ప్రభుత్వం వారు మందు పిచికారి చేయిస్తున్నారని ఇంటి పరిసరాలలో ఇంట్లో కూడా చేయించుకోవాలని ఇంట్లోని గోడ మీద కూడా పిచికారీ చేయించాలని గ్రామస్తులు తెలిపారు అందరూ దోమతెర ఉపయోగించాలని ఆయన సూచించారు.

వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించు కోవాలని పశువులను గ్రామా నికి దూరంగా ఉండేట్లు చూసుకోవాలి అని తెలిపారు, గ్రామస్తులు మానవహారంగా ఏర్పడి దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అందరకూ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాశీపట్నం ప్రజలు వెలుగు ఏపీఎం సురేష్, సీసీ లు పాల్గొన్నారు,

# వేములపూడిలో ప్రత్యేక పారిశుధ్య పనులు



నర్సీపట్నం : మండలంలోని వేముల పూడి గ్రామ పంచాయతీలో మంగళ వారం పంచాయతీ కార్యదర్శి డిఎస్‌కె ఎస్‌వి. సంజీవరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్య పనులు చేయడం జరిగింది.

దీనిలో భాగంగా గ్రామంలో వేప చెట్టువీధి, గాంధీ బమ్మ సెంటర్, వీవర్స్ కాలనీలో గల కాలువలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చోడవరం పోలీస్ స్టేషన్ సందర్శించిన అనకాపల్లి డిఎస్పీ కె.శ్రావణి

చోడవరం : చోడవరం పోలీస్ స్టేషన్‌ను అనకాపల్లి డి.ఎస్పీ కె.శ్రావణి మంగళవారం మధ్యాహ్నం సందర్శించారు. డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమె సాదారణ తనిఖీలలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా చోడవరం ఎస్.ఐలు డి.లక్ష్మీనారాయణ, మునాఫ్, టి.దివ్య,పోలీస్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలను అందచేశారు. ముఖ్యంగా సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని, ఇసుక అక్రమ రవాణా, ట్రాఫిక్ నియంత్రణ తదితర వాటిపై మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# 3065 మందికి ఇళ్ల స్థలాలు

## తహశీల్దార్ శ్రీనివాస్

నాతవరం : మండలంలో 3065 మందికి 76 ఎకరాలు భూమి అవసరమని తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. వీరి ఇళ్ల స్థలాల కోసం మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ భూములు గుర్తించడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సర్వేయరు వీఆర్వోలు స్పెషల్ డ్రైవ్ ద్వారా గ్రామాల్లో ప్రభుత్వ భూములను గుర్తించే పనిలో ఉన్నారన్నారు. ప్రస్తుతం 42 ఎకరాల భూమిని గుర్తించామన్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఉన్న ప్పటికీ అవి ఆక్రమణలో ఉన్నాయన్నారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానంగా స్పందన కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రైతులకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.

# మానవ అక్రమ రవాణాపై ర్యాలీ



మాకవరపాలెంలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

మాకవరపాలెం : ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం మాకవరపాలెంలో ర్యాలీ నిర్వ హించారు. దీనిలో భాగంగా కిశోర బాలికలకు, తల్లులకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నియంత్రణకు అందరూ కృషి చేయా లన్నారు. దీనిపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ కె.పుష్పలత, అంగ న్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీలో సదుపాయాలు కల్పించాలి



అనకాపల్లి : పట్టణంలో జీవిఎంసీ పెద్ద హైస్కూలులో ఇటీవల ప్రారంభించిన జూని యర్ కాలేజీలో మౌళిక సదు పాయాలు కల్పించాలని, శాసన మండలిలో సభ్యుడు బుద్ద నాగజగదీష్, విద్యా శాఖా మంత్రిని కోరారు. ఆయన శాసన మండలిలో మంగళ వారం మాట్లాడుతూ రెండు కోట్ల, 30 లక్షల రూపాయలు 11 క్లాసు రూములు నిర్మించా రన్నారు. అందులో ముడు రూములుకు మాత్రమే కరెంట్, ఫ్యానులు, కుర్చీలు ఏర్పాటు చేసారని, మిగతా 8 ఇంటికి ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదన్నారు. ప్రాధమికంగా ఒక విద్యాసంస్థ ఏర్పాటు చేసినప్పుడు సదు పాయాలన్నా సమకూర్చిన తర్వాత మాత్రమే విద్యా సంవత్సరాన్ని ప్రారంభించవలసి ఉందన్నారు. 2019 ఫిబ్రవరిలో ప్రారం భించడంతో 106 మంది విద్యార్థులు, 124 మంది విద్యార్థినీలు, కళాశాలలో జాయిన్ అయ్యారన్నారు. టాయిలెట్స్ లేకపోవడంలో మహిళా విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుని అన్ని సదుపాయాలు కల్పించేందుకు విద్యాశాఖాధి కారులు చర్యలు తీసుకునేలా మండలి చైర్మన్ చొరవ చూపాలని బుద్ద నాగజగదీష్ విజ్ఞప్తి చేశారు.

**మొదటి పేజీ తరువాయి**

## వరద గోదారి

నాలుగు గ్రామాలు జలదిగ్బంధమయ్యాయి. వరద ఉద్ధృతికి వశిష్ట గోదావరి పాయలోని బూరుగులంక వద్ద ఉన్న రహదారి గట్టు తెగిపోయింది. దీంతోపాటు పెదపూడిలంక, బుడిమీడిలంక, అరిగెలవారిపేట వాసులకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. నాటుపడవలపై ప్రాణాలు పణంగా పెట్టి రాకపోకలు సాగిస్తున్నారు. పాఠశాల విద్యార్థులు కూడా ప్రాణాలకు తెగించి ప్రయాణిస్తున్నారు. ఏటా సెప్టెంబరులో సొంతడబ్బుతో మట్టి కట్ట నిర్మించుకోవడం.. సీజన్‌లో అది కొట్టుకుపోవడం రివాజుగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారధి నిర్మించాలని కోరుతున్నారు.

## తలాక్.. తలాక్.. తలాక్.. పై పునఃపరిశీలించాలి

బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేస్తాం అని విజయసాయిరెడ్డి తెలిపారు.

ఈ బిల్లులో అంశాలు సరిగాలేవు: ఆజాద్

సామాజిక మాధ్యమాల్లో తలాక్ చెప్పడాన్ని సుప్రీంకోర్టు నిషేధించిందని.. ఈ బిల్లులో అంశాలు సరిగా లేవని రాజ్యసభలో కాంగ్రెస్ పక్ష నేత గులాంనబీ ఆజాద్ అన్నారు. బిల్లు ప్రకారం నిందితుణ్ని మూడేళ్లు జైలులో పెడితే భార్య పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి కసరత్తు లేకుండా ఈ బిల్లును తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. ట్రిపుల్ తలాక్ బిల్లు ద్వారా ముస్లిం మహిళలకు ఎలాంటి రక్షణ ఉండదని ఆజాద్ అభిప్రాయపడ్డారు. జైలు శిక్షల వల్ల కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతాయని, భార్యాభర్తలు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. వివాహ వ్యవస్థను పటిష్ఠం చేసేలా ఈ బిల్లు ఉండాలని ఆజాద్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

అంతకుముందు ఈ బిల్లుపై కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ దీన్ని రాజకీయ కోణంలో చూడొద్దన్నారు. ఇది మానవత్వానికి సంబంధించిన అంశమని చెప్పారు. ఓ వైపు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంటే.. ముమ్మారు తలాక్ పేరిట వారిని రోడ్డుపై ఉంచడం సరైనది కాదని ఆయన వ్యాఖ్యానించారు.

## ఫైబర్ గ్రిడ్, అన్నా క్యాంటీన్ల పేరిట వందల కోట్ల అవినీతి

టీడీపీ నేతలు దోపిడీకి పాల్పడ్డారని, ఒక్కొక్క క్యాంటీన్‌కు రూ.40-50 లక్షలు ఖర్చు చేశారని మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే ఆరోపించారు. మంత్రి బొత్ససత్యనారాయణ మాట్లాడుతూ.. పేదవాడి కడుపుకొట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని, అన్నా క్యాంటీన్లను మూసివేయలేదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం హడావుడిగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశారని, మార్చురీ పక్కన కూడా పెట్టారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వాటిపై పూర్తి ప్రక్షాళన జరిపి ప్రజలకు మేలు చేకూర్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు బొత్స తెలిపారు. రాష్ట్రంలో 183 అన్నా క్యాంటీన్లు మాత్రమే ఉన్నాయన్నారు.

# గవర్నర్ పర్యటనను జయప్రదం చేయాలి

## అధికారులను ఆదేశించిన జెసి శివ శంకర్





విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ గౌ.బిశ్వ భూషణ్ హరిచందన్ విశాఖ నగరంలో రెండు రోజుల పర్యటనను విజయవంతం చేయాలని సంయుక్త కలెక్టరు ఎల్ .శివ శంకర్ అధికారులను ఆదేశించారు గవర్నర్ పర్యటన పై ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రోటోకాల్, కార్యక్రమాల నిర్వహణలో చిన్న పొరపాటు కూడా జరగకుండా చూసుకోవాలన్నారు. రెవెన్యూ పోలీస్ జీ.వీ.ఎం.సీ., వి.ఎం ఆర్.డి. ఎ., నేవీ, పోర్టు అధికారులు సమన్వయంతో జయప్రదం చేయాలి అన్నారు. గౌరవ గవర్నరు జూలై 31వ తేదీ ఉదయం విజయవాడ నుండి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం వస్తారని రెండు రోజులు నగరంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొని ఆగస్టు 1వ తేదీ విజయవాడ తిరిగి వెళతారని తెలిపారు.

బుధవారం తూర్పు నావికాదళం ఆపరేషన్ బేస్ సందర్శించి, సర్క్యూట్ హౌస్ వెళతారని, సాయంత్రం కైలాసగిరి కి వెళ్లి తెలుగు మ్యూజియం తోపాటు కైలాసగిరిని తరువాత డా. వై.యస్సార్ సిటీ సెంట్రల్ పార్క్ ను సందర్శిస్తారు. గురువారం ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సందర్శించి బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రారంభిస్తారు. మధ్యాహ్నం నుండి పోర్ట్ ట్రస్ట్ ను సందర్శించి రాత్రికి విజయవాడ బయలుదేరుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ బందోబస్తు పోలీస్ శాఖ వారు నిర్వహిస్తారని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, గవర్నర్ సందర్శించే అన్ని ప్రదేశాలలోనూ అధికారులు తగిన ఏర్పాట్లను చేసి ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలన్నారు. నేవీ, పోర్టు అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు డిప్యూటీ కలెక్టర్లు తాసిల్దార్ లు అన్నీ ఏర్పాట్లను చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వీ. కృష్ణమోహన్, డి.ఆర్.ఓ. ఎం. శ్రీదేవి, జె.సి. 2 వెంకటేశ్వరరావు, ఎస్. ఎస్. ఎ. పి. ఓ. వి సన్యాసిరావు, జడ్పీ సీఈవో రమణమూర్తి,ఆర్.డి.ఒ. తేజ్ భరత్, డి.ఆర్డి.ఎ. పిడి రామ్మోహన్, వి.ఎం.ఆర్. డి.ఎ. సెక్రటరీ ఏ. శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ వి.రాజు, జీ.వీ.ఎం.సీ. వైద్యాధికారి, యూ. సి. డి. పి. డి., విద్యుత్, అగ్నిమాపక , విశాఖ పోర్టు తూర్పు నౌకా దళ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు నీడలో గోవాడ శారదానది వంతెన

- కనీస నిర్వహణకు నోచుకోని వైనం
- నదీ ప్రవాహానికి కొట్టుకుపోతున్న పునాది రాళ్ళు
- వంతెనపై ఇరువైపుల మట్టి పేరుకుపోయి మొలుస్తున్న మొక్కలు
-ఇరుకు వంతెనగా మారడంతో పాదచారులు, వాహనదారుల అవస్థలు



గోవాడ శారదానది వంతెనపై పెద్దయొత్తున పేరుకుపోయిన మట్టి, మొలుస్తున్న పిచ్చి మొక్కలు

చోడవరం : చోడవరం-అనకాపల్లి ప్రధాన రహదారి గోవాడ శారదానది వంతెన నిర్లక్ష్యపునీడలో కొట్టుమిట్టాడుతుంది. స్వాతంత్ర్యం రాక ముందు బ్రిటీషువారి హయాంలో నిర్మాణం చేపట్టిన ఈ వంతెన ద్వారా రోజు వందలాధి వాహనాలు ప్రయాణాలు సాగిస్తుంటాయి. మైదాన ప్రాంతాల వారికి విశాఖ ఏజెన్సీకి ప్రయాణాలు సాగించాలంటే ఈ వంతెన మార్గంద్వారానే వెలుతుండాలి. అయితే పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో కనీస మరమ్మత్తులకు నోచుకోక వంతెన పూర్తిగా శిధిలావస్థకు చేరింది. వంతెన మూల స్థంబాల వద్ద ఇసుక కోతకు గురై, నదీ ప్రవాహదాటికి రాళ్ళు కొట్టుకుపోవడంతో వంతెన మరింత శిధిలావస్థకు చేరుకుంది. మరొకవైపు వంతెనపై రోడ్డుకు ఇరువైపుల మట్టి పెద్ద ఎత్తున పేరుకుపోవడం, పిచ్చిమొక్కలు మొలవడంతో వంతెన మరింత ఇరుకుగా మారి పాదచారులు, వాహనదారుల రాక పోకలకు మరింత ఇబ్బందికరంగా మారింది.

దీంతో ఇటుగా ప్రయాణాలు సాగిస్తున్న వారు వంతెనపై వెళ్ళే టప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. ఇటుగా ప్రయాణాలు సాగిస్తున్నవారికి ఏపాటి ఏమరు పాటుగా ఉన్నా ప్రమాదాలకు గురి అవుతున్నారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ చెరకు క్రషింగ్ సీజన్లో చెరకులోడుతో వెళుతున్న టైరుబండ్లు, ట్రాక్టర్లు, లారీల రాకతో మరింత ఇబ్బందికరంగా మారుతుంది. గత దశాబ్దాకాలంగా వాహనాల రద్దీ మరింత పెరగడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన వంతెన నిర్మాణం చేపట్టడంతో పాటు, వంతెనపై పేరుకుపోయిన మట్టిని, పిచ్చి మొక్కలను తొలగించాలని పలువురు వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.

# అప్పన్న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజన సేవ



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనారసిం హస్వామి వారి ఆలయంలో మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనసేవ వైదికులు సిబ్బంది ఘనంగా జరిపారు

ఆలయంలో శ్రావణమాసం పురస్కరించు కొని ఆలయాన్ని శు భ్రంచేసి శుద్దిచేశారు . ఆలయంలోపల భోగమండపం ఆస్థానమండపం బేడా మండపం మరియు జ్వాలా తోరణాలు తోరణ దీపాలను శుభ్రంచేసి అమ్మవారికి శ్రావణ మాసంలో పూజకు సిద్ధంచేశారు తిరుమంజన సేవ పురస్కరించు కొని స్వామి వారి మధ్యాన్నం నుండి నిలుపుదల చేసారు.ఈ సేవలో దేవస్థాన సిబ్బందితో పాటుగా పెద్ద ఎత్తున మహిళాభక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## పార్లమెంట్ నియోజకవర్గానికో స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్

*అసెంబ్లీలో మంత్రి అవంతి శ్రీనివాస్ రావు*

అమరావతి: పార్లమెంట్ నియోజకర్గానికి ఒక స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి అవంతి శ్రీనివాస్ రావు తెలిపారు. చివరి రోజు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీకి సెల్ఫ్ గోల్ చేసుకోవడం అలవాటుగా మారిందని విమర్శించారు. ఎన్నికలు వచ్చేవరకు టీడీపీకి నిరుద్యోగ భృతి గుర్తుకు రాలేదన్నారు. ఏపీలో 10 లక్షల మంది నిరుద్యోగులు ఉంటే, 4 లక్షల మందికి నిరుద్యోగ భృతి అందించారన్నారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి సంతోషంగా ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో భారీ స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు.

కాంట్రాక్టు ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని కోరుతూ

# డిఎం & హెచ్ఓ ఆఫీసు ముట్టడి

## 300 మంది అరెస్టు



విశాఖపట్నంః రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ రెండవ ఏఎన్ఎం, లతో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేయాలని ఏపీ ప్రభుత్వ కాంట్రాక్ట్ రెండవ ఏఎన్ఎం డిమాండ్ చేస్తూ ఈ రోజు విశాఖ జిల్లా డిఎం & హెచ్ఓ ఆఫీసును ముట్టడించారు. పోలీసులు బలవంతంగా మహిళలని చూడకుండా ఈడ్చేశారు. అరెస్టు అయిన వారిని 4వ పట్టణ, ఎంవిపి స్టేషన్, పోలీసు బ్యారక్స్‌లో తరలించారు. ఇద్దరు ఎఎన్ఎంలకు గాయాలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది.

ఏపీ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ టీచర్స్ వర్కర్స్ జెఏసి రాష్ట్ర ఛైర్మన్ ఎ.వి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలు కి ముందు పాదయాత్రలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడున్నర లక్షల కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారు. అందర్నీ పర్మినెంట్ చేస్తారని ఎదురుచూస్తుంటే సచివాలయంలో ఉద్యోగాల భర్తీకి ఉత్తర్వులు ఇచ్చారు.

గ్రామ సచివాలయంలో మహిళ ఏఎన్ఎం లను భర్తీ కి ఉత్తర్వులు ఇచ్చారు. రాష్ట్రంలో ఎనిమిది వేల మంది కాంట్రాక్ట్ రెండవ ఏఎన్ఎం, యూరోపియన్, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు, 104, ఎన్ఎన్సియు, ఆర్సిహెచ్2 లలో ఎఎన్ఎంలు గా జిల్లా ఆస్పత్రిలో గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్నారు వీరిని పర్మినెంట్ చెయ్యకపోగా క్రొత్తగా ఉద్యోగాల భర్తీకి ఉత్తర్వులు ఇవ్వడం అన్యాయం. రాష్ట్రంలో భర్తీ చేయనున్న 13 వేల ఏఎన్ఎం పోస్టులలో ఇప్పటివరకు పనిచేస్తున్న 8వేల మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎం అందరిని పర్మినెంట్ చేయాలని ఏపీ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ టీచర్స్ వర్కర్స్ జేఏసీ డిమాండ్ చేస్తున్నది. ప్రభుత్వ నిర్ణయం

ఉపసంహరించి ఉన్న వారందరిని గ్రామ, వార్డ్ సచివాలయంలోభర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ఈ ధర్నాలో సంఘం జిల్లా నాయకులు దేవకి, కృష్ణవేణి, సునీల, కుమారి, ఏపీ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ టీచర్స్ వర్కర్స్ జె ఏ సి రాష్ట్ర ఛైర్మన్ ఎ.వి నాగేశ్వరరావు, జెఎసి జిల్లా ఛైర్మన్ ఆర్ శంకర్రావు, కన్వీనర్ పి.మణి, సిఐటియు జిల్లా కార్యదర్శి వి.వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది.



ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మొహాన్ రెడ్డిని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ విజయ ప్రసాద్ మళ్ళ (మాజీ ఎమ్మెల్యే), విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్ ఛార్జ్

# గీతంలో గ్రీన్ బిల్డింగ్ వారోత్సవం



సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లోని ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ విద్యార్థి విభాగం ఆద్వర్యంలో మంగళవారం ప్రపంచ గ్రీన్ బిల్డింగ్ వారోత్సవాన్ని నిర్వహించారు. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ అమరావతి శాఖ కో-ఛైర్మన్ టి.వి.ఆర్.చౌదరి ముఖ్యఅతిధిగా హజరై పర్యావరణహిత నిర్మాణాల అవసరంపై ప్రసంగించారు. కౌన్సిల్ విశాఖ శాఖ కో-ఛైర్మన్ కె.లీలాప్రసాద్ తక్కువ శక్తివనరులను ఉపయోగించుకునే భవన నిర్మాణాలను గుర్చి తెలియజేశారు.

ఫైర్ అండ్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ అద్యక్షుడు డి.రాజ గోపాల్ రెడ్డి హరిత భవనాలలో ఫైర్ సేఫ్టీ అంశాల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.మోహన్ అద్యక్షత వహించారు. బిఆర్క్, ఎమ్.ఆర్క్ విద్యార్థులు పాల్గోన్నారు.

# డెల్లాయిట్ టెక్నోత్సవ్‌లో గీతం విద్యార్థుల ప్రతిభ




సాగర్‌నగర్ః ప్రముఖ బహుళజాతి ఐటి సంస్థ డెల్లాయిట్ జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన “ టెక్నోత్సవ్ 2.0 పోటీలలో గీతం ఇంజనీరింగ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కేంపస్ ఇంటర్వ్యూలు లేకుండానే భారీవేతనంతో ఉద్యోగాలు సాధించారు. ముంబయిలో జరిగిన ఈ పోటీలకు దేశం నలుమూలల నుంచి 13 వేల మంది విద్యార్థులు హజరుకాగా ఐటి రంగం పై వివిధ దశలుగా డెల్లాయిట్ సంస్థ పోటీలను నిర్వహించింది.

ఇందులో గీతం విద్యార్థులు ఎమ్.విజయ్, వి.రామమూర్తి కౌశిక్, ఎస్. లక్ష్మీదీపిక ఫైనల్స్ వరకు తమ సత్తా చాటారు. విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ డెల్లాయిట్ సంస్థ ప్రాంగణ నియామకాలతో సంబంధం లేకుండా రూ.7.6 లక్షల రూపాయల వార్షిక వేతనంతో ఉద్యోగాలను ఆఫర్ చేసింది.

విద్యార్థులను గీతం ట్రైనింగ్ ప్లేస్ మెంట్ అధికారి గురుమూర్తి గంగాధరన్ మంగళవారం కార్యక్రమంలో అభినందించారు.

# దేశీయ విత్తనాలతో రక్షాబంధనాలే ఆరోగ్యకరం, ఆనందదాయకం



విశాఖపట్నంః అన్న చెల్లెలకి లేదా తమ్ముడు అక్కకు తమ ప్రేమానురాగాలు, మమతానుబందాలకు చిహ్నంగా మన దేశంలో అనాధిగా ఆచారంగా నిర్వహిస్తున్న రక్షాబందన దినోత్సవాన్ని (రాఖీ పౌర్ణమి) ఆరోగ్యవంతంగా, ఆనందదాయకంగా నిర్వహించాలని పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ సూరపనేని విజయకుమార్ కోరారు. పిఎమ్‌వి, గ్రీన్ క్లైమేట్ టీమ్ సంయుక్తంగా మంగళవారం ఉదయం విశాఖపట్నంలో జివిఎమ్‌సికి చెందిన శివాజీపాలెం ప్రాధమిక పాతశాలలో “దేశీయ విత్తన రాఖీలు” తయారు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనందదాయకంగా మన దేశంలో నిర్వహించే ఈ రక్షాబంధనాన్ని మనం మన దేశీయ విత్తనాలతో తయారు చేయడం ఆరోగ్యకరం.

రాఖీ పౌర్ణమి రోజున ప్రతి సోదరీ తమ సోదరుడికి విత్తనాల రాఖీలనే చేతికి కట్టి సమస్త జీవావరణ పరిరక్షణకూ, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం కృషి చేయాలని కోరుతున్నామన్నారు.

చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గొండు సీతారాం మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి రోజున చేతికి కట్టే రాఖీలోని విత్తనాలను ఎక్కడైనా నాటితే పుట్టుకొచ్చే మొక్కలు వారి మమతానుబంధాలకు చిహ్నంగా పెరుగుతాయి.

పర్యావరణ కళామండలి వ్యవస్థాపకులు మజ్జి దేవిశ్రీ మాట్లాడుతూ మార్కెట్లో లభించే రాఖీలకు ప్లాస్టిక్ లేదా ఫాలితిన్ ను వినియోగిస్తున్నారని వాటివల్ల మనకు చాలా ముప్పు ఏర్పడుతుందన్నారు. కాబట్టి మనమంతా విత్తనాల రాఖీలు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

గ్రీన్ క్లైమేట్ టీమ్ వ్యవస్థాపకులు జె.వి.రత్నం మాట్లాడుతూ కూరగాయలూ, ఆకు కూరలకు చెందిన విత్తనాలు సేకరించిన విత్తనాతో విత్తన రాఖీలు చేస్తున్నామన్నారు.

దీని ద్వారా మన ఆరోగ్యానికీ, పర్యావరణ పరిరక్షణకూ, సమస్త జీవావరణ పరిరక్షణకూ, భూగర్భ జలాలను పెంపొందించేందుకూ తోడ్పడతాయి. దేశీయ విత్తనాలతో రాఖీలు ప్రతి ఒక్కరూ తమకుతాముగా తయారు చేసుకోవచ్చున్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేద్దాం.

పిఎమ్‌వి కార్యదర్శి జె.రాజేశ్వరి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 9640569182, 9948833010 నెంబర్లకు మీ పేరూ, వివరాలను నేరుగా లేదా ఎస్.ఎమ్.ఎస్ ద్వారా సంప్రదించ వలసిందిగా కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో జిఇఎస్ఎస్ కార్యదర్శి పంతులు లలిత, పిఎమ్‌వి వాలంటీర్ జి.దేవి ప్రసాద్, ప్రధానోపాద్యాయులు దుర్గాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో డిఎస్‌టి శాస్త్రవేత్త అరవిందకుమార్



సాగర్‌నగర్ః దేశంలోని విశ్వవిద్యాలయలను భోధన, పరిశోధనలలో అంతర్జాతీయ ర్యాంకింగ్‌లలో నిలపడానికి కేంద్ర ప్రభుత్వం జర్మనీ, యుకే, ఫ్రాన్స, జపాన్, రష్యా,చైనా తదితర దేశాలతో ద్వైపాక్షిక ఒప్పంధాలను కుదుర్చుకుంటోందని భారతప్రభుత్వ శాస్త్రసాంకేతిక విభాగం ఇంటర్నేషనల్ కోఆపరేషన్ డివిజన్ శాస్త్రవేత్త డాక్టర్ అరవిందకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. అంతర్జాతీయ సంభందాల ద్వారా విశ్వవిద్యాలయాలు బలోపేతం అవుతాయన్నారు.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో జరుగుతున్న పరిశోధనలను ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శరత్ చంద్ర బాబు వివరించారు.

గీతం యుజిసి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్.రామకృష్ణ మాట్లాడుతూ యుజిసి సహ బయోటెక్నాలజీ విభాగం, పర్యావరణ మంత్రిత్వ శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చి వంటి సంస్థల సహకారంలో గీతంలో పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. అంతర్జాతీయ జర్నల్స్‌లో గీతం పరిశోధనా పత్రాలు ప్రచురితం అవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవిందకుమార్‌ను గీతం విశ్వవిద్యాలయం తరుపున ఘనంగా సన్మానించారు.

# ఆధార్ లింకు సరిచేసుకోవాలి

## అనంతగిరి మండల తహసీల్దార్ వర్రపసాద్

అనంతగిరి : ప్రజా సాధికార సర్వేలో ఎవరెవరైతే తమ ఆధార్ నెంబరను జత చేసుకోలేదో అటువంటి వారు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవలసిందిగా కోరు చున్నాను మీరు అనంతగిరి తహసీల్దార్ ఆఫీసుకు రాకుండేనే మీ యొక్క ఆధార్ నెంబరును ప్రజా సాధికార సర్వే తో లింక్ చేసుకోవచ్చు. ఆధార్ లింక్ చేసుకోనుటకు ఈ క్రింది విధంగా చెయ్యండి

http://push83.sps.ap.gov.in/WEBEKYCOTP/EkycOTPAuth.aspx ఈ లింక్ పై క్లిక్ చేసి ఓపెన్ చెయ్యండి. 2) మీ ఆధార్ నెంబర్ ను టైప్ చేయండి. తద్వారా మీ మొబైల్ కి ఒక ఓ.టి.పి వస్తుంది. మొబైల్ కి వచ్చిన ఓ.టి.పి ని టైప్ చేయండి.

ఇలా మీ ఆధార్‌ను లింక్ చేసుకోండి. ఏ ప్రభుత్వ పథకం రావాలన్నా ఈ యొక్క సర్వేలో ఆధార్ లింక్ తప్పనిసరిగా ఉండాలని అందువలన పైన తెలిపిన ప్రకారం సాధికారత సర్వేలో ఆధార్ లింకు చేసుకోవాలని ఒక ప్రకటనలో అనంతగిరి మండల తహసీల్దార్ వర్రపసాద్ తెలిపారు ,

# స్పందన అర్జీల పరిష్కారంలో రాష్ట్రంలో విశాఖ జిల్లా మొదటి స్థానం

జిల్లా కలెక్టర్‌కు అభినందన .. సెప్టెంబరు 5 నుండి ఇసుక సరఫరా

మధ్యాహ్న భోజనం నాణ్యత కలిగి ఉండాలి .. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లను ఆదేశించిన

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి



విశాఖపట్నంః స్పందనకు వచ్చే అర్జీల పరిష్కారంలో విశాఖపట్నం జిల్లా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్‌ను ఆయన అభినందించారు. స్పందన అర్జీలకు సంబంధించి ఆయన విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఈ రోజు పెద్ద ఎత్తున స్పందన కార్యక్రమంలో పాల్గొంటున్నారంటే అర్జీలను త్వరితగతిన పరిష్కరించడమేనని, అధికారులు ఆ నమ్మకాన్ని నిలుపుకోవాలన్నారు. అర్జీపై తీసుకున్న చర్యలు వలన, అధికారులపై మరింత బాధ్యత పెరుగుతుందని తెలిపారు. తహసిల్దార్లు, ఎంపిడిఓలు, ఎంఇఓలు స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ఉండాలని తెలిపారు. మండల కేంద్రాల్లో ఎక్కడా అవినీతి జరుగకుండా అక్కడ ప్రజల సమస్యలను పరిష్కరిస్తే ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. అవినీతి రహిత సమాజానికి కృషి చేయాలని, అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవినీతి జరిగితే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. గ్రామాన్ని ప్రాతిపదికగా తీసుకొని భూ సేకరణ చేయాలన్నారు. గ్రామంలో ఎంత భూమి ఉన్నది గుర్తించాలని పేర్కొన్నారు. వచ్చే ఉగాది నాటికి రాష్ట్రంలో 25 లక్షల ఇళ్ల స్థల పట్టాలు పంపిణీకి కావలసిన ప్రభుత్వ భూమిని గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు.

కొత్త ఇసుక విధానం సెప్టెంబరు 5వ తేదీ నాటికి వస్తుందని, అప్పటి వరకు ఎక్కడా కొరత ఉండరాదని చెప్పారు. మధ్యాహ్న భోజన నాణ్యతను కలెక్టర్ పరిశీలించాలని, త్వరలో ఏజెన్సీల బకాయిలు చెల్లింపుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సకాలంలో చెల్లింపులు జరిగితే అప్పుడే మంచి ఆహారం అందించగలరని పేర్కొన్నారు. గ్రుడ్ల నాణ్యతపై ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ, వార్డ్ సచివాలయాలకు భవనాలను గుర్తించాలని, కంప్యూటర్, ప్రింటర్, ఇంటర్ నెట్, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సచివాలయాలకు వచ్చే అర్జీలను 72 గంటల్లో ఆరోగ్య కార్డు, రేషన్ కార్డ్, పింఛను తదితర సేవలు అందాలన్నారు.

గ్రామ వాలంటీర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని చెప్పారు. 1.36 లక్షల గ్రామ సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. వాటి పరీక్షలను ప్రతీ జిల్లాలో కనీసం లక్ష మంది రాస్తారని, అందుకు కావలసిన ఏర్పాట్లు చేసేందుకు కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు. పనిచేయని ఆర్ ఓ ప్లాంట్లు, మురుగునీటి శుద్ధి ప్లాంట్స్ పై దృష్టి కేంద్రీకరించాలని, పాఠశాలలు, ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాలు మెరుగు పడాలని తెలిపారు. సదుపాయాల కల్పనకు ముందు, తరువాత స్థితిని తెలియజేసే ఛాయా చిత్రాలను సమర్పించాలన్నారు.

పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ కేంద్రాలు ఉండాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, ఎల్.వి. సుబ్రహ్మణ్యం, డిజిపి గౌతమ్ సవాంగ్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.శ్రీదేవి, స్పందన పర్యవేక్షకులు నారాయణరావు, ఇ సెక్షన్ విభాగం పర్యవేక్షకులు రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలను పాటించాలి

## రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి



శ్రీకాకుళం: స్పందన అర్జీలు, మధ్యాహ్న భోజన పథకం వంటి పలు అంశాల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం స్పందన, మధ్యాహ్న భోజన పథకం, ఇళ్ల పట్టాల పంపిణీ, కొత్త ఇసుక విధానం, అవినీతి నిర్మూలన, గ్రామ, వార్డు వాలంటీర్ల నియామకం వంటి పలు అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చిన ఆర్జీల పరిష్కారంలో నాణ్యత ఆత్యావశ్యకమని చెప్పారు. ఉగాది నాటికి పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అవినీతి రహిత సమాజానికి కృషి చేయాలని, అవినీతి నిర్మూలనకు కలెక్టర్లు మరింత ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. సెప్టెంబరు 5వ తేదీ నాటికి కొత్త ఇసుక విధానం వస్తుందని, అప్పటి వరకు ఎక్కడా ఇసుక కొరత ఉండరాదని తేల్చిచెప్పారు.

మధ్యాహ్న భోజనంలో మరింత నాణ్యతను పాటించాలని, ఈ పథకంపై కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో పంపిణీ చేసే గుడ్ల నాణ్యతపై కూడా ప్రత్యేక బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. త్వరలో గ్రామ, వార్డ్ సచివాలయాలకు భవనాలను గుర్తించాలని, వాటికి అవసరమైన కంప్యూటర్, ఇంటర్నెట్, కలర్ ప్రింటర్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గ్రామ వాలంటీర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. త్వరలో 1.36 లక్షల గ్రామ సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని అందుకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, ఆసుపత్రులలో పనిచేయని ఆర్.ఓ.ప్లాంట్లు, మురుగునీటి శుద్ధి ప్లాంట్స్ పై దృష్టి కేంద్రీకరించాలని, అన్నారు. వర్షాభావ పరిస్థితుల రీత్యా రైతులకు అవగాహన కలిగించాలని, తక్కువ నీటితో పండే పంటల దిశగా రైతులు అడుగులు వేసే దిశగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతీ పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ కేంద్రాలు ఉండాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చే ఆర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. జిల్లా స్పందన కేంద్రాన్ని మండల స్పందన కేంద్రంతో అనుసంధానం చేసి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విశాఖపట్నంకు మూడు ఇసుక రీచ్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సరఫరా చేస్తున్నామని వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ పి.రజనీకాంత రావు, జిల్లా రెవెన్యూ అధికారి కె. నరేంద్ర ప్రసాద్, సహాయ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఏ.కల్యాణ చక్రవర్తి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్.కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ప్రజాస్వామ్యమా!? రాక్షసత్వమా!?

ఉత్తర్రపదేశ్‌లో లైంగిక దాడి బాధితురాలి కుటుంబాన్ని వెంటాడి వేధిస్తున్న తీరు దిగ్భ్రాంతికరంగా ఉన్నది. తమపై ఎమ్మెల్యే లైంగికదాడికి పాల్పడ్డాడని ఉన్నావ్‌కు చెందిన ఒక బాలిక ఆరోపించిన నాటినుంచి ఆమె కుటుంబంపై దాడులు సాగుతూనే ఉన్నాయి. ఆదివారం ఆమె ప్రయాణిస్తున్న వాహనాన్ని ఒక ట్రక్కు గుద్దుకోవడంతో ఆ బాలిక బంధువులు, ఈ కేసులో కీల క సాక్షులు అయినట్టి ఇరువురు మహిళలు మరణించారు. బాలిక, ఆమె న్యాయవాది తీవ్రంగా గాయపడ్డారు. ఆమె పక్కటెముకలు, కంటెబొక్క, కాలు, చేయి విరిగిపోవడంతో పాటు ఒళ్ళంతా తీవ్రగాయాలై వెంటిలేటర్‌పై విషమ పరిస్థితిలో ఉన్నది. నెంబర్ ప్లేట్‌పై నల్లరంగు పూసిన ట్రక్కు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడాన్ని బట్టి ఆ బాలికను, ఆమె కుటుంబాన్ని నిర్మూలించడానికి కుట్ర పన్నారని తెలిసిపోతూనే ఉన్నది. తమ కుటుంబాన్ని నిర్మూలిస్తామని నిందితుడి బంధువులు హెచ్చరించినట్టు బాలిక కుటుంబం ఆరోపించింది. అయినా పోలీసులు మొదట సాధారణ ప్రమాదం అన్నట్టుగానే మాట్లాడారు. కానీ ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉండటంతో సీబీఐ దర్యాప్తు చేస్తుందని అంటున్నారు. ట్రక్కు యజమాని రుణం చెల్లించలేకపోవడం వల్ల నెంబర్ ప్లేట్‌ను మలిపేసుకున్నాడని అప్పటికప్పుడు ఒక కథనాన్ని ప్రచారంలో పెట్టారు. ఈ లైంగికదాడి కేసు దేశవ్యాప్తంగా ప్రచారం పొందడంతో బాలిక కుటుంబానికి భద్రతను ఏర్పాటు చేశారు. కానీ ప్రమాదం జరిగినప్పుడు భద్రతా సిబ్బంది ఆమె వెంట లేకపోవడం ఆశ్చర్యకరం. ఉత్తర ప్రదేశ్‌లో గూండాలను నిర్మూలిస్తున్నామని చెప్పుకుంటూ మూడు వేలకు పైగా ఎన్‌కౌంటర్లు జరిపించిన ఘనత ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్‌ది. రాజకీయాలకు- నేరస్థులకు విడదీయరాని సంబంధం ఉన్న ఉత్తర్రపదేశ్‌లో అండర్ ట్రయల్స్‌ను పట్టుకొని హతమార్చడం వల్ల ఫలితం ఉంటుందా? ఈ నెల 15వ తేదీన ఒక విశ్వహిందు పరిషత్ నాయకుడిని గుర్తుతెలువని వ్యక్తులు కాల్చివేశారు. ఆ మరుసటి రోజే ఒక సమాజ్‌వాది పార్టీ నాయకుడిని ఇదే విధంగా హతమార్చారు. చట్టబద్ధ పాలన లోపిస్తే బలవంతుల రాజ్యం ఏర్పడి, బలహీనులకు భద్రత లోపిస్తుంది. మరి ఆదిత్యనాథ్ ప్రభుత్వం చట్టంతో నిమిత్తం లేనట్టు వ్యవహరించడం వల్ల సామాజిక అసమానతలు ఎక్కువగా ఉన్న యూపీలో సామాన్య ప్రజల పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మరి ఆయన పార్టీలోని ఎమ్మెల్యే జరిపిస్తున్న ఈ దాడుల సంగతేమిటి? ఉన్నావ్‌లోని లైంగికదాడికి గురైన బాలిక కుటుంబం ఎదుర్కొంటున్న దౌర్జన్యాలను గమనిస్తే, ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉంటున్నామా అనే సందేహం కలుగుతుంది. గత ఏడాది- ఈ బాలికకు ఉద్యోగం ఇప్పిస్తామని బీజేపీకి చెం దిన ఎమ్మెల్యే కుల్‌దీప్‌సింగ్ సెంగర్ నివాసానికి తీసుకుపోయారని, అక్కడ ఆమెపై లైంగిక దాడి జరిగిందనేది ఆరోపణ. ఎమ్మెల్యే కుల్‌దీప్ సింగ్‌పైనే లైంగికదాడి జరిపిన ఆరోపణ ఉన్నది. యూపీలో చట్టబద్ధ పాలన ఉంటే, ఆమె ఆరోపణలపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుగాలె. కానీ మొదట పోలీసులు ఆమె ఫిర్యాదును స్వీకరించడానికే నిరాకరించారు. ఆ తర్వాత దర్యాప్తు సరిగ్గా జరుగకపోగా, బాధితులపైనే దాడులు మొదలయ్యాయి. ఒక దశలో బాధితురాలైన బాలిక, ఆమె తల్లి ముఖ్యమంత్రి నివాసం ముందు ఆత్మాహుతి యత్నం చేశారు. బాలిక తండ్రిని తప్పుడు కేసులో ఇరికించి పోలీసుస్టేషన్‌లోనే ఎమ్మెల్యే బంధువులు తీవ్రంగా కొట్టారు. దీంతో ఆ బాలిక తండ్రి పోలీసుల అదుపులో ఉండగానే ప్రాణాలు కోల్పోయాడు. యూపీలోని బీజేపీ ప్రభుత్వం తమ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోకపోవడాన్ని అలహాబాద్ హైకోర్టు తప్పుపట్టింది. దేశవ్యాప్తంగా విమర్శలు రావడంతో ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించింది. ఎమ్మెల్యేను అరెస్టు చేసి చేశారు. అయితే ఎమ్మెల్యే జైలులో ఉంటూనే, బయట ఆ బాధితురాలిపైన, ఆమె కుటుంబంపైనా దాడులు చేయిస్తున్నాడు. దీనిని బట్టి రాష్ట్రంలో గూండాలను అంతమొందిస్తామంటున్న ఆదిత్యనాథ్ ప్రభుత్వ నిజాయితీ ఏపాటిదో తెలుస్తున్నది. దేశమంతా గమనిస్తుండగానే నిందితులు ఇష్టారాజ్యంగా సాక్షులను హతమార్చడాన్ని బట్టి యూపీలో బీజేపీ పాలన ఎంత గొప్పగా ఉన్నదో తెలుస్తున్నది. ఎక్కడైనా సామాజిక ఆర్థిక పరిస్థితిని బట్టి నేరాల సంఖ్య, స్వభావం ఉంటాయి. ఉత్తర్రపదేశ్‌లో దౌర్జన్యాలను అరికట్టాలంటే, ప్రజాస్వామిక పాలన ద్వారానే సాధించాలె. సమర్థవంతమైన, నిష్పాక్షికమైన పాలన అందించడంతో పాటు దీర్ఘకాలికంగా అక్కడి సామాజిక- ఆర్థిక పరిస్థితులలో మార్పులు తీసుకురావాలె. కానీ చట్టంతో సంబంధం లేకుండా ప్రభుత్వం కూడా దాడులకు పాల్పడటం సమర్థనీయం కాదు. తాము మూడు వేల ఘటనల్లో కాల్పులను జరిపామని, అందులో 69 మంది నేరస్తులు మరణించారని, 838 మంది గాయపడ్డారని ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ చెప్పుకున్నారు.

## కేసీఆర్ తీరుతో రాష్ట్రంపై రూ.40 వేల కోట్ల భారం

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శలు



హైదరాబాద్: తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించకపోవడం వల్ల రాష్ట్రంపై రూ.వేల కోట్ల అదనపు భారంతో పాటు నీటి ఎత్తిపోతలో విలువైన 15 రోజుల సమయం కోల్పోయామని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి ఉంటే ఇప్పటికే సుందిళ్లకు జలాలను తరలించే అవకాశం ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. మేడిగడ్డ, అన్నారం ఎత్తిపోతలతో అదనపు భారంతో పాటు అత్యంత కీలకమైన సమయం కూడా వృథా అయిందన్నారు. సీఎం కేసీఆర్ ఒంటెద్దు పోకడలతో రాష్ట్రంపై రూ.40 వేల కోట్లకు పైగా అదనపు ఆర్థిక భారం పడిందన్నారు.

ఇప్పటికైనా సీఎం తన ఆలోచన మార్చుకొని తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించాలని డిమాండ్ చేశారు. తమ్మిడిహట్టి నుంచి గురుత్వాకర్షణ కాలువ ద్వారా నీరు సుందిళ్ళకు వస్తుందని.. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్ట్ పర్యాటకానికి మాత్రమే పనికొస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మిస్తే ప్రభుత్వ డొల్లతనం బయటపడుతుందన్న ఆయన.. కేసీఆర్ మూర్ఖపు ఆలోచనలతో రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం పడుతోందని ఆక్షేపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మీడియా సంపాదకులు, ప్రతినిధులను తీసుకెళ్తోన్న కేసీఆర్.. వారిని తమ్మిడిహట్టి వద్దకు కూడా తీసుకెళ్ళాలని జీవన్‌రెడ్డి కోరారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో వారిని తమ్మిడిహట్టికి తీసుకెళ్తామని చెప్పారు.

## ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌ను కాలితో తన్నిన ఎమ్మెల్యే కుమారుడు

### జగ్గయ్యపేట ఎమ్మెల్యే కుమారుడిపై కేసు

మాదాపూర్ : విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ పోలీసులతో దురుసుగా ప్రవర్తించడంతోపాటు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌ను కాలితో తన్ని ఇష్టానుసారంగా దూషించాడో ఎమ్మెల్యే కుమారుడు. మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం పొద్దుపోయాక ఘటన జరిగింది. మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కృష్ణ సోమవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఖానామెట్ చౌరస్తాలోని మీనాక్షి స్కైలాంజ్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు. రద్దీ నియంత్రణలో భాగంగా హైటెక్స్ కమాన్ వైపు నుంచి వస్తున్న వాహనాలను కొద్ది సేపు నిలిపాడు. అటుగా వచ్చిన ఓ కారు నిబంధనలు అతిక్రమించి ముందుకు వెళుతుండటంతో వారించాడు. కారులో నుంచి దిగిన ఏపీ ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కుమారుడు సామినేని ప్రసాద్ కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగాడు. నన్ను నువ్వు అంటావా అంటూ దుర్భాషలాడాడు. రోడ్డుకు అవతలివైపు విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్‌రెడ్డి అక్కడి చేరుకుని అతన్ని వారించే ప్రయత్నం చేశాడు.

అతను లక్ష్యపెట్టకపోవడంతో స్టేషన్‌కు రావాల్సిందిగా కోరారు. ఈ పరిణామంతో ఆగ్రహించిన ప్రసాద్ నన్ను సేష్టన్‌కు రమ్మంటావా?

అంటూ ఇన్‌స్పెక్టర్‌ను పక్కకు నెట్టేయడంతోపాటు ఆయన్ని కాలుతో తన్ని దూషించాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న మిగతా పోలీసుల సాయంతో సీఐ అతన్ని అదుపులోకి తీసుకుని మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే తనయుడిపై 332, 353, 506 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్టు మాదాపూర్ పోలీసులు వెల్లడించారు.

## మరోసారి బ్యాట్ ఝళిపించిన యువరాజ్



బ్రాంప్టన్: భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ కెనడా గ్లోబల్ టీ20 లీగ్‌లో సత్తా చాటుతున్నాడు. లీగ్‌లో టొరంటో నేషనల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న యువీ ఆరంభ మ్యాచ్‌లో ధాటిగా ఆడలేక నిరాశ పరిచినా.. తర్వాతి నుంచి దూకుడుగా ఆడుతూ భారీ షాట్లతో అలరిస్తున్నాడు. ఈ క్రమంలో విన్నిపెగ్ హాక్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ యువరాజ్(45; 26బంతుల్లో 4స4, 2స6) మరో కీలక ఇన్నింగ్స్ ఆడి ఆకట్టుకున్నాడు. ఆరంభంలోనే వరుసగా రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న టొరంటో జట్టును ఓపెనర్ థామస్(65; 46బంతుల్లో 3స4, 5స6)తో కలిసి ఆదుకున్నాడు. చివర్లో పొలార్డ్(52; 21బంతుల్లో 3స4, 5స6) కూడా మెరవడంతో టొరంటో 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 216 పరుగులు సాధించింది. కాగా విన్నిపెగ్ జట్టు లక్ష్యాన్ని ఆఖరి బంతికి ఛేదించి మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. క్రిస్ లిన్(89; 48బంతుల్లో 2స4, 10స6) రెచ్చిపోయి ఆడాడు.

అయితే ఈ మ్యాచ్‌లో యువరాజ్ ఇన్నింగ్స్‌కు సంబంధించిన వీడియోను కెనడా టీ20 లీగ్ ట్విటర్ ద్వారా పంచుకుంది. యువీ మరో కీలక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడంటూ రాసుకొచ్చింది. మరోవైపు యువీలో ఏ మాత్రం జోరు తగ్గలేదంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఛాంపియన్ ఆటతో చెలరేగిపోతూ సారథిగానూ అతను జట్టును అద్భుతంగా ముందుండి నడిపిస్తున్నాడంటూ ట్వీట్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో బంతితోనూ ఆకట్టుకున్న యువీ.. కీలక బ్రావో(9) వికెట్ పడగొట్టాడు.

## వివేకా హత్యకేసులో మరొకరికి నార్కో పరీక్షలు

కడప: సంచలనం సృష్టించిన మాజీ మంత్రి, వైకాపా నేత వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా మంగళవారం పరమేశ్వర్ రెడ్డి అనే వ్యక్తిని పులివెందుల కోర్టులో హాజరు పరిచారు. పరమేశ్వర్ రెడ్డికి నార్కో ఎనాలసిస్ పరీక్షలు చేయాలని దాఖలు చేసిన పిటిషన్‌పై పులివెందుల కోర్టు సానుకూలంగా స్పందించింది. పరమేశ్వర్ రెడ్డి సమ్మతితోనే నార్కో ఎనాలిసిస్ పరీక్షలు నిర్వహించాలని కోర్టు తెలిపింది. మూడు రోజుల క్రితమే నార్కో పరీక్షల నిమిత్తం రంగన్న, ఎర్ర గంగిరెడ్డి, శేఖర్ రెడ్డిని సిట్ బృందం గుజరాత్‌కు తరలించింది.

## కవి సమయం

### కర్మఫలం అనుభవించక తప్పదు

మనిషి తాను చేసే పనుల ఫలితాలను తానే అనుభవించాలి. అప్పటికి తప్పించుకున్నా ఎప్పటికైనా తప్పక అనుభవించాలి. పూర్తిగా తప్పించుకోవడం ఎవరికీ సాధ్యం కాదు. ఇదే కర్మ సిద్ధాంతం. అందువలన మనం చెడ్డపనులు, కాని పనులు చెయ్యకూడదు. అలా చేస్తే వాటి ఫలితాలను అనుభవించేటప్పుడు మిక్కిలి బాధ కలుగుతుంది. అదే సత్కార్యములు చేస్తే వాటి ఫలితాలను ఆనందంగా, హాయిగా అనుభవించవచ్చు. మనిషి తాను చేసుకొన్న కర్మలను ఎప్పుడైనా అను భవించి తీరవలసిందే. వాటిని తప్పించుకొనుట సాధ్యము గాదు. కాబట్టి ముందు మనం ఏవి మంచికర్మలో, ఏవి దుష్కర్మలో తెలుసుకోవాలి. దుష్కర్మలకు దూరంగా వుంటూ సత్కర్మలు చేయాలి. ఎందువలననంటే జూదమనే దుష్కర్మను ధర్మరాజు పాటించడం వలన దాని ఫలితముగా ఆయనను తీసుకువచ్చి అతని కర్మఫలములు అనుభవించుటకై దైవము అతని కంటె అల్పుడైన విరాట రాజు దగ్గర సేవ చేయుటకు కంకుభట్టును చేసెను కదా! అలాగే చరిత్రలో తమ కర్మఫలాలను అనుభవించుటకు బాధలు పడినవారు వున్నారు. భగవానుడు ఈ విషయాన్ని భగవద్గీతలో స్పష్టంగా వివరించాడు. కాబట్టి మంచి చెడుల విచక్షణ కలిగి వర్తించకపోతే తరువాత మనము చాలా బాధపడాల్సి వస్తుంది. ఈ విషయాన్ని ఓ శతక పద్యం ద్వారా వినండి

కర్మమెప్పుడైన గడిపోవగరాదు
ధర్మరాజు దెచ్చి తగనిచోట
గంకుభట్టుజేసె గటాగటా దైవంబు!
విశ్వదాభిరామ వినరవేమ.

రచన : వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : ఆషాఢ; తిథి : చతుర్దశి ఉ.11.07; పునర్వసు ప.2.55; రా.వ.10.30ల 12.01.

బుధవారం 31-07-2019

**మేషం** : సొంతంగా వ్యాపారం చేయాలనే మీ ధ్యేయం కార్యరూపం దాల్చుతుంది. స్త్రీలకు బంధువులతో సఖ్యత నెలకొంటుంది. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. అర్థాంతరంగా నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. గత విషయాలు జ్ఞప్తికి వస్తాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. **వృషభం** : కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. ఆప్తుల నుంచి కొత్త విషయాలు గ్రహిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు చికాకుపరుస్తాయి. ఆస్థి పంపకాలలో సోదరులతో ఒక అవగాహనకు వస్తారు. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కొంత కుదుటపడతారు. **మిథునం** : ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. భాగస్వామిక చర్చలు ప్రశాంతంగా ముగుస్తాయి. వృత్తిపరమైన చికాకులు ఎదురవుతాయి. నూతన పరిచయాలు, వ్యాపకాలు అధికం అవుతాయి. సిమెంటు, కలప, ఐరన్ వ్యాపారస్తులకు పురోభివృద్ధి. స్త్రీలకు షాపింగ్ వ్యవహారాలలో అపరిచితన వ్యక్తులపట్ల మెలకువ అవసరం. **కర్కాటకం** : పత్రిక, ప్రింటింగ్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం అవుతుంది. ఆర్థిక లావాదేవీలు సమర్థవంతంగా పూర్తి చేస్తారు. ప్రతి వ్యవహారంలోనూ లౌక్యంగా వ్యవహరించటం మంచిది. ఆకస్మిక ప్రయాణాలు తప్పవు. వ్యాపారాభివృద్ధికి కొత్త కొత్త ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. మీడియా రంగాల వారు నూతన వార్తలు సేకరిస్తారు. **సింహం** :నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలు సంతృప్తినిస్తాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దైవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. ఒక వ్యవహారంలో ఎదుర్కొంటున్న అనిశ్చితి, ఆందోళన తొలగిపోవటంతో ఒకింత మనశ్శాంతి లభిస్తుంది. ఒక సందర్భంలో మిత్రుల తీరు మీకు మనస్తాపం కలిగిస్తుంది. **కన్య** : నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలు అనుకూలిస్తాయి. ప్రముఖుల సిఫార్సులతో మీ వ్యవహారాలు చక్కబడతాయి. మీ శ్రీమతి ఇచ్చిన సలహాలను పాటించండి. స్త్రీలకు వాహనయోగం లాంటి శుభ ఫలితాలు ఉన్నాయి. దంపతుల మధ్య చికాకులు తొలగిపోతాయి. **తుల** : బంధుమిత్రుల నుంచి మొహమాటాలు ఎదుర్కొంటారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. ఏదైనా అమ్మకానికి చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కోల్పోయిన అవకాశం, వస్తువులు చేజిక్కించుకుంటారు. ప్రేమికులకు అనుకున్న సంబంధాలు కుదరటంతో వారిలో పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. **వృశ్చికం** : బంధువుల కోసం మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవలసి వస్తుంది. పంతాలు, పట్టింపులకు సమయం కాదు. ప్రేమికుల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. పెద్దలు, ప్రియతముల గురించి అప్రియమైన వార్తలు వినాల్సి వస్తుంది. సంఘంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయి. ధనం అధికంగా వ్యయం చేస్తారు. **ధనుస్సు** : స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులు తప్పవు. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఏకాగ్రత అవసరం. ఆర్థిక విషయాలలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. చిరు వ్యాపారులకు కలిసి రాగలదు. గృహంలో బంధుమిత్రుల రాకతో సందడి వాతావరణం నెలకొంటుంది. స్నేహితులతో కలిసి విహార యాత్రలలో పాల్గొంటారు. **మకరం** : ఓర్పుతో వ్యవహరించటంవల్ల ఒక సమస్య పరిష్కారం అవుతుంది. మీ ఉన్నతిని చాటు కోవటం కోసం ధనం విరివిగా ఖర్చు చేస్తారు. నూతన పెట్టుబడుల గురించి చర్చిస్తారు. కుటుంబ పెద్దల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ఆర్థిక విషయాలలో సంతృప్తి చేకూరుతుంది. **కుంభం** :మిమ్మల్ని అభిమానించే వారి మనస్సులను బాధపెట్టకండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కావని గమనించండి. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో ధనం అధికంగా ఖర్చు చేస్తారు. మీ ప్రమేయం లేకుండానే కొన్ని చిక్కులు పరిష్కారం అవుతాయి. పాత మిత్రులను కలుసుకుంటారు. వాహన ఛోదకులకు మెలకువ అవసరం. **మీనం** : పొదుపు దిశగా మీ ఆలోచనలు కొనసాగుతాయి. ఇచ్చి పుచ్చు కునే వ్యవహారాలలో మీదే పైచేయిగా ఉంటుంది. నిరుద్యోగులకు చిన్న సదవ కాశం లభించినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. స్త్రీలకు స్వీయ సంపాదనపట్ల ఆసక్తి, వ్యాపకాలు అధికం అవుతాయి.

## 126 ఏళ్ళ చరిత్ర గల రత్నగిరిపై వెలిసిన సత్యదేవుని ఆలయం



పంపానది హోయలు ఓ పక్క, సత్యదేవుని స్తోత్రాలు మరో ప్రక్క. ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో రమణీయ ప్రకృతి దృశ్యాలతో పర్యాటకులకు మదిని దోచేస్తుంది. అన్నవరం 126 ఏళ్ళ చరిత్ర గల రత్నగిరిపై వెలిసిన సత్యదేవుని ఆలయంతో ఈ ప్రాంతం పర్యాటక శోభను సంతరించుకుంది. విజన్ 2020 నాటికి పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందే అవకాశాలు మెండుగా కనిపి స్తున్నాయి. కష్టాలను తీర్చే దేవునిగా భక్తులు కొలుస్తు వుంటారు.

జాతీయ రహదారి చెంతన ఉండడంలో పర్యాటకుల తాకిడి కూడా ఎక్కువగా వుంటుంది. ఆలయాల్లో సత్యదేవుని హుండీ ఆదాయం మరింత పెరిగింది. అంతే కాకుండా వ్రత మండపాల్లో నిర్వాహకులు దానదర్మాల పేర్లతో భక్తులు నుంచి వసూలు చేసే సొమ్ములు, ఇతర వస్తువులను అరికట్టే విధంగా కఠినమైన నిబంధనలు పెట్టారు. దీంతో అన్‌సీజన్‌లో కూడా సత్యదేవుని ఆదాయం పెరిగింది. నెలవారి వస్తున్న హుండీ ఆదాయమే దీనికి నిదర్శనం.

రత్నగిరి కొండపై నిర్విరామంగా కొనసాగుతున్న సత్యదేవుని నిత్య అన్నదాన పథకం ఎందరో భక్తుల ఆకలిని తీరుస్తోంది. సత్యదేవుని మూలధనంతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

మొదట్లో రోజుకు వందలాది మందికి ఈ పథకం ద్వారా ఉచితంగా ఆహారం అందించేవారు. ప్రస్తుతం అన్నదాన పథకం ద్వారా వేలాదిమంది ఆకలిని దేవస్థానం తీరుస్తుంది. భక్తుల నుండి విరివిగా విరాళాలు రావడంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు.

నాణ్యత, పరిశుభ్రతలో రాజీ పడకుండా చర్యలు తీసుకోవడంతో ఈ పథకానికి విశేష ఆదరణ వస్తోంది. రత్నగిరి కొండపై కాలుష్యాన్ని వారించి యాత్రికులకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.

ఇందులో భాగంగా రత్నగిరి కొండపై వేలసంఖ్యలో మొక్కలను పెంచుతున్నారు.

### ఆకట్టుకొంటున్న ఫలభా యంత్రం

రత్నగిరిని సందర్శించే యాత్రికులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఫలభాయంత్రం, సూర్యరశ్మి ఆధారంగా ఖచ్చితమైన గణాంకాలతో కూడిన కాలం తెలపడం దీని ప్రత్యేకత. ఇటువంటి యంత్రాలు దేశంలో రెండు మాత్రమే వున్నాయి. ఒకటి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద వుండగా మరొకటి రత్నగిరిపై ఉంది.

ఇక్కడకు విచ్చేసిన యాత్రికులు సత్యదేవుని సందర్శించుకున్న వెంటనే ఈ యంత్రాన్ని వీక్షిం చేందుకు క్యూ కడుతున్నారు.

## సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# వైభవంగా బంగారమ్మతల్లి పండుగ అణుపు మహోత్సవం

సబ్బవరం : మండలంలోని అసకపల్లి గ్రామంలోని గ్రామ ఇలవేల్పు ఆరాధ్య దైవమైన భక్తులు అడిగిన కోరికలు తీర్చే కల్పవల్లి అయిన శ్రీ బంగారమ్మ తల్లి పండుగ మంగళవారం అంగ రంగ వైభవంగా అనుపు మహోత్సవం జరిగింది. మంగళవారం ఉదయం 5 గంటల నుండి అమ్మవారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. అసకపల్లి పంచాయితీ ఆలయ ధర్మకర్త మాజీ ఆర్ఈసిఎస్ వైస్ చైర్మన్ కాపుశెట్టి శేషు, మాజీ సర్పంచ్ కాపుశెట్టి దేముడమ్మ, ఎంపిటిసి కరణం రామునాయుడు, పారిశ్రామిక వేత్త భర్నికాన సాయినాధరావు కర్రి నర్సింగరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు వారికి ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం జరిగిన పండుగ ఈ ఏడాది భక్తులు అత్యధిక సంఖ్యలో దర్శనం చేసుకున్నారు.

ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కమిటీ వారు తగు జాగ్రత్తలు తీసుకున్నారు ఆలయం వద్ద ప్రసాదాలు, మజ్జిగ, పులిహోర ఉచితంగా వితరణ చేసారు. సాయంత్రం 5 గంటలకు గ్రామ పురవీధుల్లో తీన్‌మార్ డప్పులతో సాముగరిడీలతో, చిడతలు, భజనలతో, కోలాటాలతో అంగరంగ వైభవంగా అణుపు మహోత్సవం జరిగింది. రాత్రి 7 గంటలకు పండుగ సందర్భంగా ఎమ్.కె.హెచ్ సౌండ్స్‌తో డాన్స్ బేబి డ్యాన్స్ పలు వినోద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## ఏసీబీ వలకు చిక్కిన జీవీఎంసీ ఉద్యోగిని



అనకాపల్లి : జీవీఎంసీ అనకాపల్లి జోన్ లో అసిస్టెంట్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న లక్ష్మి అనే ఉద్యోగి మంగళవారం ఏసీబీ వలకు చిక్కింది. జోన్ పరిధిలో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించడానికి గాను ఆమె వారి నుంచి మనిషికి పది వేల రూపాయల చొప్పున లంచం డిమాండ్ చేసింది. తాము అంత మొత్తం చెల్లించలేమని బతిమలాడినా వినక పోవడంతో యర్రంశెట్టి సుభద్ర అనే మాజీ కార్మికురాలు ఏసీబీకి ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో వలపన్నిన ఏసీబీ అధికారులు ఆరు వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ రంగరాజు ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి.

## జీవన ఎరువుల వినియోగంపై అవగాహన

నాతవరం : విబి.అగ్రహారం గ్రామంలో మంగళవారం నాతవరం మండల వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో వంద శాతం రాయితీపై జీవన ఎరువులైన సూడోమోనస్, ఆజోస్పైరిల్లం, ఫాస్ఫో బాక్టీరియాలను రైతులకు అందజేశారు. అనంతరం రైతులకు ఈ జీవన ఎరువుల వినియోగం, ఉపయోగంలో దృశ్యరూపంలో ప్రొజక్టర్ ద్వారా చూపించారు. ఈ సందర్భంగా ఆత్మ బిటిఎం పి.సౌజన్యవాణి మాట్లాడుతూ జీవన ఎరువులు అయిన అజోస్పైరిల్లం వేయడం వల్ల గాలిలో ఉన్న నత్రజని స్థిరీకర స్థాయి, ఫాస్ఫోబాక్టీరియా వేయడం వల్ల నీటిలో కరగని రూపంలో ఉన్న భాస్వరాన్ని కరిగేలా చేసి మొక్కకు అందిస్తుందని చెప్పారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు అభినందనలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఎన్.యమ్.యమ్.ఎస్ లో సెలక్షన్ అయిన వారికి ప్రభుత్ తరపున మంజూరు కాబడిన సర్టిఫికేట్ లను గుత్తుర్తి.శాంతి,పక్కుర్తి.చిన్న లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి.యస్.రెడ్డి మంగళవారం అందజేశారు.అయితే ఈ విద్యార్థులు ఇరువురికి సంవత్సరమునకు 12 వేల రూపాయలు చొప్పున 9,10 తరగతులకు మరియు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరములకు కలపి రూ. 48,000/- ప్రభుత్వం అందజేస్తుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి మాష్టారు,శర్మ,సీతా మహలక్ష్మి, శారదా,రమేష్, నాగరత్నం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అవార్డు పొందిన ఇరువురు విద్యార్థులను ఎమ్ఈవో రమణ మరియు స్థానిక నాయకులు,పెద్దలు అభినందనలు తెలియజేశారు.

## ఆగష్టు1, 2 తేదీలలో శ్రీ సత్యదేవుని దివ్య కళ్యాణ మహోత్సవాలు : ఈవో ఎం.వి.సురేష్‌బాబు

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి 129 వ ఆవిర్భావ దినోత్సవం ఆగస్టు1మరియు 2 వ తేదీలలో ఘనంగా నిర్వహించనున్నారు.ప్రతీ సంవత్సరం శ్రావణ శుద్ధ విదియ నాడు జరిగే ఈ వేడుక ఈ సంవత్సరం ఆగస్టు 1,2వ తేదీలలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా 1వ తేదీన శ్రీ స్వామివారికి విశేష పూజలు,అభిషేకాలు నిర్వహిస్తారు.2వ తేదీన సాయంత్రం 7-30 ని.ల నుండి స్వామివారి నిత్యకళ్యాణ మండపంలో జరిగే ఫల,పుష్ప సేవ ఆద్యంతం చూసి తరించవలసినదే.ఈ ఫల,పుష్ప సేవకు స్వామి, అమ్మవార్లను వివిధ రకాల ఫలాల తోనూ,పుష్పాలు తోనూ అలంకరించిన మండపంలో ఉంచి పూజలు నిర్వహిస్తారు.ఈ సంవత్సరం మండపేట కు చెందిన సురుచి ఫుడ్స్ వారు 500 కేజీల లడ్డూను సమర్పించడం విశేషం.ఫల,పుష్ప సేవ అనంతరం ఆ ఫలాలను, లడ్డూను భక్తులకు ప్రసాదంగా వితరణ చేస్తారు.ఈ సందర్భంగా స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం ఈవో ఎం.వి. సురేష్ బాబు తెలిపారు.

## మహిళా పోలీసు వలంటీర్ ఇంటర్వ్యూలు వాయిదా

కోటవురట్ల : నర్సీపట్నం డివిజన్ పరిధిలోని మహిళా పోలీసు వలంటీర్ అభ్యర్థులకు ఈ నెల 30న నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలు వాయిదా పడినట్లు ఎస్సై మధుసూధనరావు తెలిపారు. నర్సీపట్నం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరగాల్సిన ఇంటర్వ్యూలు అనివార్య కారణాలతో వాయిదా పడిందన్నారు. మళ్లీ వీటిని ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామన్నారు.

## కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

రోలుగుంట : గ్రామ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారం పట్ల బాధ్యతగా విధులు నిర్వహించాలని ఎంపిడిఒ ప్రభాకరరావు ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యదర్శులతో సమావేశమయ్యారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : వెలుగు ఏపీఎం సురేష్



అనంతగిరి : అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ కాశీపట్మం గ్రామంలో వెలుగు ఏపిఎం సురేష్ ఆధ్వర్యంలో మహిళలు గ్రామ ప్రజలతో ప్రజలతో కలిసి దోమల పై దండయాత్ర కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో లో వెలుగు ఏపీఎం సురేష్ మాట్లాడుతూ దోమల వలన ఎన్నో జబ్బులు ముఖ్యంగా మలేరియా వ్యాధి వస్తుందని కనుక దోమలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం వారు ఇచ్చిన దోమతెరలు వినియోగించుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగు నీరు లేకుండా ఇంకుడు గుంతల తవ్వుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా కాశీపట్నం మహిళలు పెద్ద ఎత్తున ఈకార్యక్రమంలో పాల్గొన్నారు వీరితో పాటు వెలుగు సీసీలు పాల్గొన్నారు.

## కక్ష సాధింపులకు దిగితే క్షమించేదిలేదు : మాజీ ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : గతంలో జరిగిన పొరపాట్లు వలన తెలుగుదేశంపార్టీ ఓటమి చెందిందని తిరిగి అటువంటి పొరపాట్లు పునరావృతం కానివ్వనని అనాకపల్లి మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మంగళవారం పూడిమడకరోడ్‌లో కళ్యాణి నర్సింగ్ హోం మేడపై పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు డాక్టర్ కాండ్రేగుల నారాయణరావు 58వ జన్మదిన వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొని హాజరైన కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ అభిమానులను ఉద్దేశించి ప్రసంగించారు. తప్పులు జరిగిన మాట వాస్తవం అన్నారు. ఆ తప్పులు దిద్దుకుంటానని చెప్పారు. తిరిగి అటువంటి తప్పులు పునరావృతం కాకుండా చూస్తానన్నారు. స్థానిక సంస్థలకు సిద్ధంకావాలన్నారు. ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగితే ఘన విజయం సాదించడం కాయమని కార్యకర్తల హర్షద్వానాల మద్య ప్రకటించారు. కక్ష సాదింపులకు దిగితే క్షమించేది లేదన్నారు. నెలకి ఒకసారి తెలుగుదేశంపార్టీ సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. అనకాపల్లి మండలం, కశింకోట మండలాల సమావేశాలు నెల నెల క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమైన గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విమానాలు పునరుద్ధరించి రాష్ట్రం అభివృద్ధి పధంలో నడపాలి

**పశ్చిమ నియోజకవర్గము శాసనసభ్యులు గణబాబు**

విశాఖపట్నం : పశ్చిమ నియోజకవర్గము శాసనసభ్యులు గణ బాబు అసెంబ్లీలో మాట్లాడుతూ, ప్రతిపక్ష సభ్యులు మాట్లాడిన ప్రతి విషయాన్ని అధికార పక్షం వారు విమర్శలుగా భావించకుండా, సలహాలుగా తీసుకోవాలని హితవు పలికారు. మన రాష్ట్రంలో జాతీయ అంతర్జాతీయ విమానాలు రద్దు కావడం వలన, పెట్టుబడిదారులు రాక రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాకపోతే, పేదవాడికి ఉపాధి దొరకక ఇబ్బందులు పడతారని, చంద్రబాబు నాయుడు పరిపాలనలో గవర్నమెంట్ ఆప్ ఇండియాను ఒప్పించి, ఎన్నో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేసి, ప్రపంచంలో అన్ని చోట్లకు విమానాలు నడిచే విధంగా చేశారని, ఇంతకు ముందు విశాఖ పట్నం నుండి 60 విమానాలు పయనించేవని, రానురాను తగ్గిపోతున్నాయని, ప్రతిరోజూ బెంగుళూరుకి 5 విమానాలు వెళ్ళేవి, అటువంటిది ఇప్పుడు 3 మాత్రమే వెళుతున్నాయి. ఎయిర్ ట్రావెల్ అసోసియేషన్ టూర్స్ అండ్ ట్రావెల్స్‌ఛాంబర్ ఆఫ్ ఎయిర్ క్రాఫ్టు వారితో మాట్లాడి వారి సూచనలు, సలహాలు తీసుకొని విమానాలు పునరుద్ధరించి రాష్ట్రం అభివృద్ధి పధంలో నడపాలని కోరారు.

## పోడు భూమి సాగు రైతులకు పట్టాలు పంపిణీ చేయాలి : అనంతగిరి మాజీ ఎంపీటీసీ ధీసరి గంగరాజు



అనంతగిరి : మండల పరిదిలో గల వివిధ గ్రామాల నుంచి 350 మంది గిరిజనులకు పోడుభూములను సాగుచేసుకొని జీవించు చున్న సాగుదారులకు పోడు భూమి హక్కు పత్రాలు ఇవ్వాలని దీనిపై ప్రత్యేక ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేసినందుకు గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దీసరి గంగరాజు మాజీ వైస్ సర్పంచ్ జన్ని గుండు డి లక్షణ్ తాహశీల్దార్ వెంకట వర్రపసాద్ డీటి మురళీ ధర్ నకు వినతిపత్రం అంద జేశారు పోడు భూమి సాగుదారులను గుర్తించి పట్టాలు మంజుకు చేస్తామని అనంతగిరి తహసీల్దార్ వర్రపసాద్ చెప్పారు.

# మహిళల అభ్యున్నతికి వికాస సంస్థ సేవలు

## చోడవరంలో మహాజన సభలో.. -మేక్సు ఫౌండర్ పరిమి ఝాన్సీరాణి

చోడవరం : మహిళలు, చిరు వ్యాపారుల అభ్యున్నతికి వికాస (మేక్సు) సంస్థసేవలు ఉన్నాయని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని సంస్థ ఫౌండర్ పరిమి ఝాన్సీ అన్నారు. పట్టణంలోని కోపరేటివ్ కోలనీలో గల వికాస మేక్సు 20వ ప్రాతినిధ్య మహాజన సభను సంఘ అధ్యక్షురాలు కోరుకొండ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజరు రెడ్డి రమణమ్మ సంస్థ సాధించిన ప్రగతి నివేధిక వినిపించారు. ఈ ఏడాది 25 కోట్లు టర్నోవర్ చేయగా, 13.50 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు.షేరుధనం వడ్డీ 20 శాతం, లాభం 9 లక్షలు సాధించామని సభ్యులకు వివరించారు. అనంతరం పాలక వర్గ సభ్యులలో ముగ్గురు సభ్యుల పదవీకాలం పూర్తైన కారణంగా వారి స్థానంలో ముగ్గురు సభ్యులను కొత్తగా ఎన్నుకున్నారు. కొత్తగా ఏర్పడిన పాలక వర్గంలో అధ్య క్షులుగా పుల్లేటి వరహాలమ్మ, ఉపాధ్యక్షురాలుగా గరుగుబిల్లి హైమావతి ఎన్నికయ్యారు. అనంతరం వారి చేతుల మీదుగా 60 ఏళ్ళు పైబడిన మహిళా సభ్యులకు చీర, వెయ్యి రూపాయిులు నగదు,మరణించిన సభ్యురాలి భర్తకు 20 వేల నగదు, అలాగే 60 ఏళ్ళు పైబడి మరణించిన సభ్యుల వారసులకు 10 వేల రూపాయల ఇన్సూరెన్సు నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో వికాస సంస్థ సిఈవో ఎస్.కిరణ్, ఎన్నికల అధికారి పి.ఎం.వి.స్వామి, ఆర్క్ ప్రసాద్ ,వివిధ గ్రామాలకు చెందిన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వికాస సంస్థ ద్వారా సత్కారం పొందిన మహిళలు



## CHANGE OF NAME

I, SUNKARI MADHAVI JYOTHI
W/O. SUNKARI ANIL BABU
Resident of
44-22-54, FLAT NO. 301,
RAMALAYAM STREET
HARNATH TOWER
RAILWAY NEW COLONY
VISAKHAPATNAM, AP
do hereby declared that changed my old name
SUNKARI MADHAVI JYOTHI
to new name
SUNKARI MADHAVI
request all to consider my name
SUNKARI MADHAVI
W/O. SUNKARI ANIL BABU

## CHANGE OF NAME

I, MICHAEL CHRISTY RAJAN
S/O. SOOSAI CHRISTOPHER
Resident of
6-20-13, FLAT NO. 102,
SUPRA SNEHA ABODE
EAST POINT COLONY
KDPM SCHOOL LANE
VISAKHAPATNAM, AP
do hereby declared that changed my old name
MICHAEL CHRISTY RAJAN
to new name
CHRISTOPHER MICHAEL CHRISTY RAJAN
request all to consider my name
CHRISTOPHER MICHAEL CHRISTY RAJAN
S/O. SOOSAI CHRISTOPHER

## బహిరంగ ప్రకటన

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది, నా క్లయింట్లు విశాఖపట్నం జిల్లా, శ్రీనగర్ ఏరియా, సువర్ణ రెసిడెన్సీ ఫ్లాట్ నెం.303, కాపురస్తులు గణేశ్వరరావు కుమారుడు (1) గేదెల రాజశేఖర్; విజయనగరం జిల్లా కురుపాం మండలం, లంకాజోడు గ్రామం కాపురస్తులు A.గొంపస్వామి గారి కుమారుడు (2) A.విప్లవ కుమార్ యిచ్చిన భోగట్టా మేరకు; నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు ఆస్థికి సంబంధించి, విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం, చిన ముషిడివాడ, సావిత్రినగర్ దరి, ఎస్.సి, బీసీ కాలనీ, డోరు నెం.10-148 కాపురస్తులు గుమ్మడి కృష్ణమూర్తి గారి భార్య 1) గుమ్మడి దేముడమ్మ మరియు ఈమె కుమారుడు 2) గుమ్మడి వెంకట రమణలతో య.0.48 సెం॥ట్ల మెట్టు భూమికి స్వాధీన క్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవరాఫ్ అటార్నీ (ఇర్రివోకబుల్) వ్రాయించుకొని యున్నందునను; సదరాస్థిని నా క్లయింటు ఇక మీదట తమ పేర సేల్ డీడ్ రిజిస్ట్రీ చేయించుకొని దలచిన దరిమిలా, ఈ విషయమై ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల వారంరోజులలోగా తెలియజేయగలరు.

షెడ్యూలు ఆస్థి : విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, చిన ముషిడివాడ గ్రామం, రెవెన్యూ గ్రామం సర్వే నెం.95ఇ రులో య 0.26 సెంట్లు మరియు సర్వే నెం.98-4 ఎఫ్‌లో య 0.22 సెంట్లు మొత్తం య.0.48 సెంట్లు, పట్టా నెం.603 కలిగిన మొత్తం భూమికి ఏకప్రతి హద్దులు :

**తూ॥ - ముమ్మన నాగరాజు యిల్లు & యితరుల భూమి**
**ద॥ - గిన్నెల అప్పారావుకి ఆర్.చిన్న అప్పలనాయుడు అమ్మిన భూమి**
**ప॥ - సర్వే నెం.98/4సి లోని ఆర్.చిన్న అప్పలనాయుడు భూమి**
**ఉ॥ - సర్వే నెం.94/15లోని భూమి & రస్తా**

**M.D.Ramesh Kumar (Raja)**
**Advocate,**
**Gopalapatnam,**
**Visakhapatnam - 530027**
**Cell : 92466 21254**

## PUBLIC NOTICE

My client B. Naga Mani has purchased Plot No.9A, land admeasuring 75 Sq.Yds covered by Survey No. 49/1 of Madhavadhara Village vide Registered Sale Deed bearing document No.3074 of 2012. The General public is hereby informed that link document Registered Sale Deed bearing Document No.416 of 1988 dated 25-01-1988 in favour of K. Krupavathi pertaining to the said property is lost, In case any person (s) or institution finds the above said document or have claim or interest on the said property, they may contact the undersigned within 7 days from the date of this notice.

**P. PAPA RAO, Advocate**
D.No.51-14-27/2, Kranthi Nagar,
Seethammadhara, Visakhapatnam.
**Cell:9493939340, 9866330337.**

# ఇళ్ల పట్టాలు పంపిణీకి సంబంధించి సర్వేను వేగవంతం చేయండి

## ఆర్డీవో గోవిందరావు



నర్సీపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి సంబంధించి తహశీల్దార్‌లు సంబంధిత మండల గ్రామాలకు ప్రత్యక్షంగా వెళ్లి భూములను పరిశీలించాలని నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు ఆదేశించారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో నర్సీపట్నం డివిజన్ 10 మండలాల తహశీల్దార్లు, డిప్యూటి తహశీల్దార్లు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఉగాది నాటికి ఇళ్ల పట్టాలు జారీ చేయనన్న నేపథ్యంలో ప్రభుత్వ భూములను గుర్తించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25లక్షల ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నందున విశాఖ జిల్లాకు సుమారు 2లక్షల ఇళ్ల పట్టాలను జారీ చేయాల్సి ఉంటుందన్నారు. కాబట్టి తహశీల్దార్‌లు ఒక నిర్దిష్టమైన ప్రణాళికలు తయారు చేసుకొని క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ భూములను పరిశీలించాలన్నారు. 2020 మార్చి నాటికి సిద్ధం చేయాల్సి ఉందన్నారు. సంబంధిత మండలాల్లో నిర్దేశించిన లక్ష్యాల మేరకు పల్స్ సర్వే ప్రకారం అర్హులైన ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి మహిళల పేరిట పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు తమకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాదీనం చేసుకునే విధంగా చూడాలన్నారు. ముందుగా లబ్ధిదారులను గుర్తించి ఎంత స్థలం కావాలన్నది పరిశీలించాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున సర్వే వేగవంతం చేయాలన్నారు. ఇళ్లకు సంబంధించి పట్టాలను మహిళ పేరుతో పొందుపరచాలన్నారు. గ్రామాల వారి ఎఫ్ఎంబి దగ్గర పెట్టుకొని ప్రభుత్వ భూమి గుర్తించే కార్యక్రమాన్ని ఖచ్చితంగా జరగాలన్నారు. ప్రభుత్వ భూమి తప్పిపోకుండా సర్వే నంబర్ల వారీగా చూడాలన్నారు. మొదట ఏ సమస్య లేని భూములను గుర్తించాలని, తర్వాత వివిధ సంస్థలకు కేటాయించిన భూములు వినియోగంలో లేకపోతే వాటి గురించి కూడా పరిశీలించాలన్నారు. కొండలు, గుట్టలు, శ్మశానాలు దగ్గర కాకుండా ఇల్లు నిర్మించుకోవడానికి వీలుగా ఉండే విధంగా పరిశీలించాలన్నారు. తహశీల్దార్లు స్వయంగా వెళ్లి భూములను పరిశీలించి ఆయా మండలాల్లో సరిపడా భూమి దొరకని పక్షంలో ఆసైన్డ్ లేక ప్రైవేటు భూముల భూసేకరణ ఉంటుందని, వాటికి ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం అవినీతి లేకుండా నిష్పక్షపాతంగా, ఎలాంటి విమర్శలకు తావు లేకుండా పారదర్శకంగా భూసేకరణ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో నర్సీపట్నం డివిజన్‌లోని తహశీల్దార్‌లు, డిటిలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరం

## తహశీల్దార్ శ్రీనివాస్



నాతవరం : మంగళవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నాతవరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టికల్ 23 ప్రకారం మానవ అక్రమ రవాణా చట్టరీత్య నేరమన్నారు. ప్రస్తుతం ఈ అక్రమ రవాణా మహిళల్లో, చిన్న పిల్లల్లో ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుతం అక్రమ రవాణా 58 శాతం ఉందన్నారు. 11 నుండి 18 సంవత్సరాల బాలికలకు ప్రలోభాలకు గురి చేసి అక్రమ రవాణా చేస్తున్నారన్నారు. మహిళలను లైంగిక వేధింపులకు గురి చేయడం కూడా దీనిలోకి వస్తుందన్నారు. చిన్న పిల్లలను అక్రమంగా తరలించి బాల కార్మిక వ్యవస్థను కూడా ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇవన్ని అరికట్టాలంటే అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.విజయకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాలలో వసతుల కరువు




పాలిటెక్నిక్ వసతి గృహం



అధ్వాన్నంగా ఉన్న కిటికీలు

నర్సీపట్నం : విశాఖజిల్లాలో పాలిటెక్నికల్ కళాశాలలు ఎన్నో ఉన్నప్పటికీ నర్సీపట్నం పాలిటెక్నిక్‌కు ఒక ప్రాముఖ్యత ఉంది. కొన్ని వందల మంది ఇక్కడ ఉత్తీర్ణులై ఇంజనీర్లుగా, సైంటిస్టులుగా, మైనింగ్ ఆఫీసర్లుగా తయారయ్యారు. నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాల అంటే రాష్ట్రంలో పేరుగాంచినది. అందరూ రాష్ట్ర నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి తమ భవిష్యత్‌కి పునాది వేసుకుంటారు. కొంత మంది నర్సీపట్నంలో ఇళ్లను అద్దెకు తీసుకొని వస్తూపోతూ ఉంటారు. కొంత మంది తమ బంధువుల, స్నేహితుల ఇళ్లలో ఉండి చదువుకుటంఆరు. సుదూర ప్రాంతపు వారు మాత్రం పాలిటెక్నిక్ కాలేజికి ఆనుకొని ఉన్న హాస్టల్‌లో ఉంటూ చదువుతుంటారు. అయితే ఉన్న హాస్టల్‌లో దుర్వాసనతో చెత్తాచెదారం పేరుకుపోయి గచ్చులు సరిగా లేక కిటికీలు, తలుపులు లేక ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్ల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. విద్యార్థులకు వాటర్ సదుపాయం లేదు. కిచెన్ గానీ, వంట స్థలం గానీ సరిగా లేదు. అయిన విద్యార్థులు తప్పనిసరి పరిస్థితుల్లో సర్దుకొనిపోతుంటారు.

గతంలో చాలా మంది విద్యార్థులు ఇక్కడ ఉండి రోగాల బారిన పడిన సందర్భాలు లేకపోలేదు. విద్యార్థుల గదిలో సిగరెట్ ప్యాకెట్‌లు, కైనీ ప్యాకెట్లు మొదలనవి దర్శనమివ్వడం గమనార్హం. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వసతులు కల్పించి గదులు పరిశుభ్రత చేయి హాస్టల్‌లో వసతులు మెరుగుపర్చాలని పలువురు కోరుతున్నారు.

# ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామునాయుడు

గొలుగొండ : ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రామునాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ ఇల్లు లేనివారికి ఇంటి స్థలం ఇవ్వాలని పేపర్లకే ప్రకటనలు పరిమితమౌతున్నాయన్నారు. నూతన ప్రభుత్వం గ్రామాల వారీగా స్థలాలపై ప్రభుత్వ అధికారులు సర్వే చేపడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలా కాకుండా ఇల్లు లేని పేదవారికి ఇంటి స్థలం ఇవ్వాలని, అలాగే పింఛన్‌లు దరఖాస్తు చేసు కున్న వారికి, ప్రతీ ప్రభుత్వ పథకాలు ఏమైనా ప్రతీ పేదవారికి అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల కార్యవర్గ సభ్యులు, జిల్లా రైతు సంఘం నాయకులు సత్యనారాయణ, లోకారపు అప్పల నాయుడు, కిల్లాడ అప్పలనాయుడు, సత్యనారాయణ, జి.రాధాకృష్ణ, కె.చిరంజీవి పాల్గొన్నారు.

# ఘనంగా గోపి పుట్టినరోజు వేడుకులు



పరవాడ:పరవాడ మండలం గొర్లివానిపాలెం గ్రామపంచాయతీ వైయస్సార్సీపి యువ నాయుకుడు గొర్లి గోపాలకృష్ణ గారు జన్మదిన వేడుకలు వైభవంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి లో పెందుర్తి నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అదీప్ రాజ్ కేక్ కటింగ్ చేసి గొర్లి గోపాలకృష్ణకు తినుపించారు.అనంతరము జన్మదినశు భాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో చిప్పాడ రామారావు, పైలరాదాకృష్ణ తథితర్లుపోల్గొన్నారు.

# సీఎంను కలిసిన వంశీ



విశాఖ సిటీ : మంగళవారం జన నేత, ఆంధ్రప్రదేశ్ ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని విశాఖ మహా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ కలిసారు. నగరంలో పార్టీ విషయాలును చర్చించారు. పార్టీలో ప్రారంభం నుంచి కష్టపడి , జెండా మోసిన ప్రతి ఒక్కరికి ఇక ముందు మంచిరోజులు వస్తున్నాయని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ జెండా నగరంలో ఎగురవేయ్యాలని అన్నారు. సీఎంను కలవడం ఎంతో సంతోషం కలిగిందని అనందం వ్యక్తం చేశారు.

# ప్రధాని నరేంద్రమోడీ పరిపాలనకు ఆకర్షితులై బిజేపిలో చేరుతున్న యువత




అచ్యుతాపురం : ప్రధాని నరేంద్రమోడీ పరిపాలనకు ఆకర్షితులై యువత బిజేపిలో సభ్యత్వం నమోదు చేయించుకుంటున్నారని మహిళ మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు తోట విజయలక్ష్మి అన్నారు.

మంగళవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో నిర్వహించిన సంఘటన పర్వ్ -2019 సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు .ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్టంలో వచ్చే ఎన్నికలలో బిజెపి విజయం సాధిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు , కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంతిన భక్తసాయిరాం , బిజెపి నాయకులు మేరుగు కాసుబాబు ,పల్లి రాజుబాబు అదిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# సీఎం వైయస్.జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకముగా కలసిన చైర్మెన్ రోహిత్



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం చైర్మెన్ అమరావతి రాష్ట్ర సచివాలయం లో సిఎం.వైయస్.జగన్మోహన్ రెడ్డిని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ సమక్షంలో మర్యాద పూర్వకముగా కలసి సిఎం వైయస్.జగన్మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించి శ్రీ స్వామివారి జపికను అందజేశారు.

# కుటుంబ కథా నాటకం 'రక్త సంబంధాలు'

విశాఖ సిటీ : భారతీయ కుటుంబ వ్యవస్థకి ప్రపంచంలోనే గొప్ప పేరుంది. కానీ ప్రపంచీకరణ ప్రభావంతో భారతీయ కుటుంబ వ్యవస్థ బీటలు వారుతోంది. ఒకప్పు డు ఉమ్మడి కుటుంబాలు మన వ్యవస్థలో ప్రధాన భాగం ఇప్పుడు వ్యక్తి కుటుంబాలు వచ్చేసాయి. కుటుంబంలోని వ్యక్తికీ వ్యక్తికీ మధ్య స్వార్థం పెరిగింది. మనిషికీ మనసుకూ మధ్య దూరం పెరిగింది. ఉమ్మడి కుటుంబం నించి త్వరపడి వేరుపడిపోతున్నారు.

మనం పుట్టింది మట్టిలో.. మనం తినే తిండి పుట్టింది మట్టిలో.. మనం వుండే ఇల్లు కట్టంది మట్టిలో.. మనం ఛస్తే కలిపేదీ ఆ మట్టిలోనే. అలాంటి మట్టిని నమ్ముకోక, అమ్ముకుని బతుకు తెరువు కోసం సంచారజాతుల్లా వలస పోతున్నారు. ఉద్యోగాల కోసం రక్తసంబంధాలు వదులుకొని దేశవిదేశాల్లో స్థిరపడుతున్నారు. శుభకార్యాలకో, అశుభకార్యాలకో కూడా కలుసుకోలేకపోతున్నారు. ఎవరికెవరు ఏమవుతారో తెలుసుకోలేకపోతున్నారు. వయస్సు వేడిలో పిల్లలు శారీరక సుఖాలకు ఎగుబడుతున్నారు. వాళ్ల సరసాలకు వరసలేకుండా పోతున్నాయి.

కాలాలు మారినా మూలాలు మారవు. బంధాలు అనుబంధాలు రక్తసంబంధాలు యివి భారతీయ అమృతఫలాలు. అవికాదని విదేశీ వ్యామోహంలో పడి కొట్టుకుపోతే మన పవిత్ర రక్తసంబంధాలు అక్రమ రక్త సంబంధాలవుతాయి. ఏ దేశమేగినా ఎందుకాలిడినా మన మూలాలు మర్చిపోవద్దు. మన సంస్కృతీ సంప్రదాయాల్ని విడిచి




పెట్టొద్దు అని చెప్పే కుటుంబ కథా నాటకం 'రక్త సంబంధాలు'. నటీనటులు : కొల్లా రాధాకృష్ణ, జమ, భుజంగరావు, శ్రీనివాస్, మంజునాథ్, కార్తీక్, వెంకట్, శ్రీజ సాదినేని సంగీతం - సురభి నాగరాజు; సెట్ - శ్రీనివాస్ రచన: కంచర్ల సూర్యప్రకాశరావు; దర్శకత్వం: శ్రీ కొల్లా రాధాకృష్ణ. కార్యక్రమ రథసారధి: ఎన్.ఎన్.ఆర్. వ్యవస్థాపక అధ్యక్షులు - బాదంగీరసాయి (ఎ.వి.వి.ఎస్.మూర్తి) అందరూ ఆహ్వానితులే.

### దోమల నివారణ కోసం జివియంసి పరిధిలో

# 21 మొబైల్ డెంగ్యూ క్లినిక్ సంచార వాహనాలు

- జివియంసి పరిధిలోని ఆరుజోన్లు, భీమిలి అనకాపల్లిలో మొబైల్ డెంగ్యూ క్లినిక్‌లు
- వందమంది సిబ్బందితో కాల్వలలో దోమల నివారణకోసం పిచికారి
- 8932 కరపత్రాల పంపిణి
- 6 మెగా ఫాగింగ్ మేషిన్స్ - 50 మినీ ఫాగింగ్ మిషన్స్‌తో ఫాగింగ్
- సీజనల్ వ్యాధులపై గృహ సందర్శనము ద్వార చికిత్స
- ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించి పరిసరాలు పరిశుభ్రపరచాలి
- జివిఎంసి కమిషనర్ డా. జి సృజన

విశాఖపట్నం: దోమల నివారణ కోసం జివియంసి పరిధిలో 21 మొబైల్ మలేరియా డెంగ్యూ క్లినిక్ చంచార వాహనాలు పనిచేస్తున్నట్లు జివియంసి కమిషనర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జివియంసి ప్రజారోగ్య విభాగము, మలేరియా విభాగం వారు, కమిషనర్ వారి ఆదేశానుసారము జివియంసి జోన్-1, పరిధి ఒకటవ వార్డు శ్రీకాంత్ లేఅవుట్, టిఐసి పాయింట్, ఎస్.కె.ఎమ్.ఎల్ నగర్, ఆపరేషన్ కోలనిదుర్గానగర్, కనకమహాలక్ష్మి నగర్, న్యూ అంబేద్కర్ కోలనీ, నెహ్రూనగర్, జోన్-2, 12, 13, 14 పరిధిలో జగ్గారావు బ్రిడ్జి, ఫిష్ మార్కెట్, చాకలిపేట, వార్డు ఆపీసు ఏరియా, రాజేంద్రనగర్, బిటిఆర్ కోలని, జోన్-3 పరిధిలో 27వ వార్డు కనకల వీధి గెడ్డ, దోభి నాయుడు తోట గెడ్డ, సిఎమ్ఆర్ బ్యాక్ సైడ్ గెడ్డ,లలిత కోలనీ, జోన్-4 పరిధిలో 34వ వార్డు నరసింహనగర్, లెప్రసీ కోలనీ, జోన్-5 పరిధిలో 57,65, గవర జగ్గయ్యపాలెం, మింది, జోన్-68, 71 పరిధిలో ఓల్డ్ గోపాలపట్నం, లక్ష్మీనగర్, బర్త్‌నగర్, పులగానిపాలెం, నరవవానిపాలెం, బిసి కోలని, రైల్వేస్టేషన్ అనకాపల్లి పరిధిలో ఆది బేతాళస్వామి టెంపుల్ ఏరియా, అగ్గి మర్రిచెట్టు దిబ్బ వీధి, భీమిలి పరిధిలో జ్యూట్ మిల్ క్వార్టర్, విల్సన్ పేట, ఎన్టీఆర్ కోలనీ, గొల్లవీధి, మంగళవీధి ఏరియా కాల్వలలో దోమలు నివారణ కొరకు గెడ్డలు, పెద్ద కాలువలులలో ఫాగింగ్ చెయ్యడము జరిగినది.

## జ్యూట్ మిల్ కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశం



భీమునిపట్నం చిట్టివలస జ్యూట్ మిల్ సమస్య పై ఈ నెల 23.వ తేదీన విశాఖపట్నం అక్కయ పాలెం లేబర్ ఆఫీస్ లో జెసిఎల్ , డీసీయెల్ ,గ సమక్షంలో జరిగిన అగ్రిమెంట్ విషయం తెలిసినదే .కాని సోమవారం అమరావతి సచివాలయం లో పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు , కార్మిక మంత్రి వర్యులు గుమ్మనురు జయరాం , కి ఈ అగ్రిమెంట్ విషయం ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఉదయలక్ష్మి ,సమక్షంలో అగ్రిమెంట్ వివరాలు జే సి ఎల్ వెంకటరత్నం వివరాలు తెలిపారు మంత్రి వర్యులు అవంతి శ్రీనివాస్ ,గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కార్మికులకు పూర్తి బకాయిలు చెల్లించే వరకు క్వాటర్స్ ఖాళీ చెయ్యరని చెప్పారు..అలాగే కార్మికులకు ఒక పేమెంట్ చెల్లించమని యజమానిని ఆదేశించారు.యజమాని బజూరియా ఒక నెల రోజుల్లో బోనస్ ముందుగా చెల్లిస్తానని ఒప్పుకున్నారు. బజూరియ మాట్లాడుతూ నేను ఇక్కడే లాజిస్టిక్ పరిశ్రమ నిర్మిస్తానని,చెప్పారు. మంత్రివర్యులు మాట్లాడుతూ ఇక్కడ పని చేసిన కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కేవలం రెండు నెలల్లో చిట్టివలస జ్యూట్ మిల్ సమస్య ను పరిష్కరించి నందుకు కార్మిక సంఘాలు నాయకులు మంత్రి వర్యులు కి శాలువాలు కప్పి సన్మానించారు..ఈ కార్యక్రమంలో కె. వరహాలరాజు ,చిల్ల వెంకటరమణ, జీరు వెంకటరెడ్డి, దల్లి అప్పలరెడ్డి, మునకాల ఆదినారాయణ, గొం డేలు అప్పారావు, యజమాని తరపున లాయర్ జోషి పాల్గొన్నారు.

## దోమల నిర్మూలనలో భాగంగా జోనల్ కమీషనర్ పర్యటన



భీమునిపట్నం: భీమిలి జోన్ జివిఎంసి జోనల్ పరిధిలోవున్న 3,4,16 వార్డు లు , విల్సన్ పేట,కొత్తపేట, సిజే మిల్స్ ఎరియా, బుడుమూరి కల్లాలు లలో జోనల్ కమీషనర్ సి.హెచ్. గోవిందరావు,స్పెషల్ ఆఫీసర్ బి.సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్-స్వచ్ఛ సర్వేక్షణ 2020లో భాగంగా డెంగ్యూ, మలేరియా పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని జాగర్తలు సూచించారు.

నీటిని నిల్వ ఉంచరాదనీ, ఇంటి ఆవరణలో శుభ్రంగా ఉంచాలనీ,చెత్తా చెదారం ఉంచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అధికారులు,సానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



భీమునిపట్నం స్థానిక ఎగువపేట దగ్గర బీచ్ లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమయిందని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతుడి వయస్సు 40 నుంచి 45 మధ్యలో ఉంటుందని,.మృతుడు తెలుపు బనియన్, తెలుపు ఆఫ్ హేండ్స్ షర్ట్ చేతికి గోల్డ్ బ్లాక్ కలర్ చైను వాచీ, కుడిచేతికి కాశీతాడు కట్టుకుని ఉన్నట్లు చెప్పారు. ఎవరైనా తమ ఇంట్లో కనబడక పోయినవారు భీమిలి పోలీస్ స్టేషన్లలో సంప్రదించాలని తెలిపారు.

## భీమిలి మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినిలకు రాష్ట్రంలో మొదటి, రెండు ర్యాంకులు



భీమునిపట్నం: స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 2016-19 విద్యాసంవత్సరంలో డిసిసిపి కోర్సు పూర్తి చేసిన విద్యార్థిని పావనికి 92.16 శాతం తో రాష్ట్రంలో మొదటి ర్యాంకు అలాగే ఆర్ నాగ భార్గవి కి 92.13 శాతం తో రెండో ర్యాంకు సాధించారు. ఈ ఇద్దరి విద్యార్థినిలను బుదవారం కళాశాల ప్రిన్సిపాల్ పి.వి. శ్రీనివాసరావు, డి.సి.సి,పి. హెడ్ అఫ్ డిపార్ట్మెంట్ కె.శివకుమార్, ఉపాద్యాయులు అభినందించారు.వీరిద్దరు ఆగస్టు లో జరిగే షార్ట్ హేండ్ హై స్పీడ్ పరీక్ష కు హాజరు అవుతారని ప్రిన్సిపల్ తెలిపారు.

## ఈరోజు బాషోపాధ్యాయుల వ్యాయామ ఉపాధ్యాయుల ధర్నా

భీమునిపట్నం: భాషా పండిత, వ్యాయామ ఉన్నతీకరణ పదోన్నతుల కల్పనతో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా భాషా పండితులు, వ్యాయమ ఉపాధ్యాయులు ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుదవారం విజయవాడలో ధర్నా,ర్యాలీ నిర్వహించనున్నట్లు విశాఖ జిల్లా పండిత,వ్యాయమ ఉపాధ్యాయ ఐక్యవేదిక ప్రతినిధులు టి.ఎస్.ఎన్. ప్రసాదరావు, వై. దయానంద్, సి.హెచ్. రామకృష్ణ,ఉమాపతి తెలియజేసారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 10,224 భాషా పండిత.పోస్టులు, 2,603 వ్యాయామ పోస్టు లను స్కూల్ అసిస్టెంట్లు గా ఉన్నతీకరణ చేస్తూ చంద్రబాబు ప్రభుత్వం ఆమోదించడం జరిగిందని తెలిపారు. అనంతరం పదోన్నతులు కల్పించాలని జివో డిశంబర్ 15న విడుదల చేసినట్టు తెలిపారు. ఆరు నెలలైనా ఇంత వరకు ఆ సంగతే మరిచారని,తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం నకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకుండా ఉండడం బాధాకరమని తెలిపారు. సమస్యలు పరిష్కారం బుదవారం విజయవాడలో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు.ఈ ధర్నా లో భాషాపండితులు,వ్యాయమ కొస ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## నూతన తహశీల్దార్ గంగాదర్ రావును కలిసిన వైసిపి శ్రేణులు



పరవాడ: పరవాడనూతన తహశీల్దార్ శ్రీవరహలక్ష్మి నరశింహగంగాధర్ రావును మంగళవారము వైసిపి రాష్టసిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు ,మండలపార్టిప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, ఇల్లపుప్రసాద్ ,బండారురామారావు, మహలక్ష్మి నాయుడు, వెన్నెలసన్యాశిరావు,పైలఅప్పలనాయుడు జూనియర్ ,కోనరామారావుతథితర్లు మర్యాదపుర్వకంగా కలిసారు.

## విద్యార్థులకు కోరమండల్ పుస్తకాల పంపిణీ



కాకినాడ రూరల్: కాకినాడ రూరల్ వాకలపూడి, వలసపాకల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోరమండల్ ఇంటర్ నేషనల్ లిమిటెడ్ ఎల్లప్పుడు ముందుంటుందని ఆసంస్థ మానవ వనరుల విభాగం ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్ అన్నారు.సామాజిక భాధ్యతలో భాగంగా తమ సంస్థ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధులను ప్రోత్సహించేందుకు తరగతి గదుల ఆధునీకరణ,నోటుపుస్తకాల పంపిణీ చేస్తుందన్నారు. దీనిలో భాగంగా మంగళవారం వాలకపూడి,వలసపాకల న్యూకాలనీ పాఠశాలలో ఆనంద వేదికగదిని ప్రారంభించిసుమారు 400మందికి 3వేల నోటు పుస్తకాలు పంపిణీ చేసారు.అనంతరం కోరమండల్ కాకినాడ విభాగం అధ్యక్షులు రవికిరణ్ మాట్లాడుతూ ప్రజలనుండి మరిన్ని సలహాలు, అభిప్రాయాలు తెలిపితే మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగా భవానీ మాట్లాడుతూ తమ పాఠశాలను మోడల్ పాఠశాలగా రూపొందించేందుకు కోరమండల్ సంస్థ అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివన్నారు. కోరమండల్ కాకినాడ జనరల్ మేనేజర్ పద్మనాభం మాట్లాడుతూ తమసంస్థ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠవాలను ఒక్కొక్కవిభాగం దత్తతు తీసుకొని పాఠశాలల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కోరమండల్ తరుపున మేనేజర్లు పీఎస్ఎన్ మూర్తి,ధనుంజయ్, వంశ్రీకృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సెయింట్ జాన్స్ ఆంబులెన్స్ వారిచే గ్రామీణ వైద్యులకు ఫస్ట్ ఎయిడ్ మరియు హోమ్ నర్సింగ్




అనకాపల్లి: విశాఖపట్నం జిల్లా అనకాపల్లి లో స్థానిక నూకాలమ్మ గుడి ప్రక్కన శ్రీనివాస కళ్యాణ మండపం నందు "విశాఖ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం" గ్రామీణ వైద్య సభ్యులకు "సెయింట్ జాన్ అంబులెన్స్" వారిచే ఫస్ట్ ఎయిడ్ మరియు హోమ్ నర్సింగ్ శిక్షణ తరగతులు సంఘం అధ్యక్షుడు,ఫెడరేషన్ ఆఫ్ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.సత్యనారాయణ ఆద్వర్యంలో మంగళవారం ఉదయం 9 -00 గం.లకు శిక్షణ తరగతులకు సుమారు 150 మంది గ్రామీణ వైద్యులు హాజరై శిక్షణ పూర్తి చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఇ.యన్.టి డాక్టర్.విష్ణుమూర్తి ముఖ్య అతిధిగా విచ్చేసారు.ఈ శిక్షణ తరగతులను హైదరాబాదు సెయింట్ జాన్ అంబులెన్స్ వారి ఆద్వర్యంలో నలుగురు ట్యూటర్స్ డా.దేవయ్య,డా.ఎమ్.సి.రాజు,డా.జి.రవికుమార్, డా.పవన్ కుమార్ విచ్చేసి గ్రామీణ వైద్యులకు ఫస్ట్ ఎయిడ్ మరియు హోమ్ నర్సింగ్ లపై శిక్షణ ఇచ్చారు.అదే విధంగా ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డా. వంశీధర్.పుత్రేవు క్యాన్సర్ వ్యాధిపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రాధమిక వైద్య సంఘాల సమాఖ్య సంఘం కార్యదర్శి కరెళ్ళ.గణపతిరావు,కోశాధికారి సత్తారు.రాజశేఖర్,ప్రచార సహయ కార్యదర్శి పదిలం. బెన్నబాబు, ఉపాధ్యక్షుడు నాగుపోగు కోటేశ్వరరావు, రాయి శ్రీనివాసరావు, ఊటపల్లి. గోపి తదితరులు విచ్చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కరెళ్ళ గణపతిరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతీ గ్రామీణ వైద్యుడు సెయింట్ జాన్ అంబులెన్స్ ద్వారా ఫస్ట్ ఎయిడ్ మరియు హోమ్ నర్సింగ్ ట్రైనింగ్ పూర్తి చేయాలని సూచించారు. అలాగే త్వరలో గ్రామీణ వైద్యుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్.జగన్మోహన్ రెడ్డి ద ృష్టికి తీసుకొని వెళ్ళి గతంలో స్వర్గీయ వైయస్.రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన 429 పునరుద్ధరణ చేసి గతంలో ట్రైనింగ్ అయిన సభ్యులకు ఒక పరీక్ష పెట్టి అందులో ఉత్తీర్ణత పొందిన వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని,మిగిలిన సభ్యులకు ట్రైనింగ్ ఇచ్చి వారికి కూడా గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సెక్రటరీ సిహెచ్.నారాయణరావు, కోశాధికారి బుద్దా.సోమేశ్వరరావు,జె శ్రీనివాసరావు, ఆడారి శ్రీనివాసరావు, రాపేటి ప్రభాకర్, నాయుడు, కె.రమణ మరియు బి.హెచ్.ఎమ్.పి.ఏ విశాఖ జిల్లా అధ్యక్షుడు లాలం వెంకట రమణ, గౌ.అధ్యక్షుడు బొప్పన లక్ష్మణరావు, గొల్లు వామనమూర్తి,షేక్ బాబు,అచ్చియ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఎఎన్ఎంల అక్రమ అరెస్టులను ఖండించండి - సిపిఎం డిమాండ్

విశాఖపట్నం: రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ రెండవ ఏఎన్ఎం, లతో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖ జిల్లా డిఎం&హెచ్ఓ ఆఫీసును ముట్టడించారు. పోలీసులు బలవంతంగా మహిళలని చూడకుండా ఈడ్చేపారేసి వ్యానులో తోసేసారు. ఇద్దరు ఎఎన్ఎంలకు గాయాలయ్యాయి. ఎన్నికల ముందు నేను ఉన్నాను. నేను విన్నాను అంటూ కార్మికుల పోరాటాలకు మద్దతు ఇస్తానని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది. దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది.

ఎన్నికల ముందు పాదయాత్రలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని ప్రభుత్వం హామీ ఇచ్చింది. రాష్ట్రంలో మూడున్నర లక్షల కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారు. జిల్లా ఆస్పత్రులలో అన్ని విభాగాల ఎఎన్ఎంలు గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్నారు. వీరిని పర్మినెంట్ చెయ్యకపోగా క్రొత్తగా ఉద్యోగాల భర్తీకి ఉత్తర్వులు ఇవ్వడం వల్ల ఎఎన్ఎంలు అన్యాయానికి గురౌతారు. రాష్ట్రంలో భర్తీ చేయనున్న 13 వేల ఏఎన్ఎం పోస్టులలో ఇప్పటివరకు పనిచేస్తున్న 8వేల మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు అందరిని పర్మినెంట్ చేసి గ్రామ, వార్డు, సచివాయాల్లో ప్రస్తుతం పనిచేస్తున్న ఎఎన్ఎంతో భర్తీ చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.

### ఎమ్మెల్యే ధర్మశ్రీ పుట్టిన రోజు

# వేడుకలకు ఏర్పాట్లు

**స్థానిక ప్రేమ సమాజంలో పేదలకు అన్నదానం, ప్రభుత్వ ఆసుపత్రి, సబ్ జైలులో పండ్లు, రొట్టెలు పంపిణీ**




చోడవరంః చోడవరం శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ పుట్టిన రోజు వేడుకలను నేడు (బుధవారం)ఘనంగా నిర్వహించేందుకు వై.సి.పి, నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా పలు గ్రామాలలో ఎమ్మెల్యే ధర్మశ్రీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో గ్రామాలలో సందడి నెలకొంది. కాగా పుట్టిన రోజు వేడుకలలో భాగంగా స్థానిక ప్రేమ సమాజంలో పేదలకు అన్నదానం, ప్రభుత్వ ఆసుపత్రి సబ్ జైలులో పండ్లు, రొట్టెలు పంపిణీ చేయనున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. శ్రీకాంత్, పట్టణశాఖ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు తెలిపారు. అలాగే గోవాడ గ్రామంలో వై.సి.పి జిల్లా కార్యదర్శి ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.













• VIJAYABHANU - Visakhapatnam •
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com